# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 04, మార్చి 2026 16 పేజీలు


## చంద్రగ్రహణంతో కాళేశ్వరాలయం మూసివేత...

### నేడు శుద్ధి సంప్రోక్షణ అనంతరం దర్శనాలకు అనుమతి...



2లో

మహాదేవపూర్, ప్రభాతవార్త కాళేశ్వరం దక్షిణ కాశిగా పిలువబడే శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ప్రధాన ఆలయం, అనుబంధ దేవాలయాలను అర్చకులు అధికారులు ద్వారబంధనం చేశారు. మంగళవారం ఉదయం స్వామి వారికి నిత్య పూజ కంక ర్యాలు, శివ కళ్యాణం, మహా నివేదన పూజల అనంతరం ద్వార బంధనం చేశారు.

## హోలీ... రంగుల కేళీ పోలీసుల హుషారు

### ఆనందోత్సాహాలతో సంబరాలు





2లో

వరంగల్ కమిషనరేట్లో ఘనంగా హోలీ సంబరాలు.. హోదాలు మరచి చిందులు వేసిన పోలీస్ అధికారులు..

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : హోలీ పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. బ్యాండ్ వాయిద్యాల మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు చేశారు.

## ముఖ హాజరు లేకపోతే.. ఉపాధి గల్లంతే



2లో

నడికుడ, ప్రభత వార్త : ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా కూలీలకు ముఖ హాజరు (ఫేషియల్ అథన్టికేషన్) ప్రవేశపెట్టింది. మార్చి 2వ తేదీ నుంచి ఈ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. దీంతో సోమవారం నుంచే ఈ నూతన విధానం అమల్లోకి వచ్చింది.

## పోడు రగడ...



2లో

కాల్వపల్లిలో పోడుభూములలో కందకాలకు అటవీశాఖ అధికారుల యత్నం... కాల్వపల్లి పోడు రగడపై అధికారుల మోనం

ఫోన్ చేసినా స్పందించని అటవీశాఖ అధికారులు

25 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములంటూ అడ్డగింత

జీవనాధారమైన భూములను లాక్కోవద్దని గిరిజనుల వేడుకోలు

పోడు రైతులపై దౌర్జన్యం ఆపనిపక్షంలో తిరుగుబాటు : బడే నాగజ్యోతి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

ప్రభుత్వ అండతో అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గిరిజన పోడు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పోడు భూమి సాగుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జేసీబీలతో కందకాలు తవ్వడం సరికాదని పోడు భూమి సాగుదారులు హెచ్చరించారు.

# హోలీ... రంగుల కేళీ

**ఆనందోత్సాహాలతో సంబరాలు**

**రంగులు చల్లుకున్న పిల్లలు, పెద్దలు**

**రంగులతో నిండిన వీధులు ప్రేమ, ఆత్మీయతకు చిహ్నాం హోలీ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పిల్లలు, పెద్దలు ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలను జరుపుకున్నారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతి యువకులు, విద్యార్థులు హోలీ వేడుకల్లో పాల్గొని ఆనంద ఉత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. గ్రామాలు, పట్టణాలలో వీధుల్లో రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ హోలీ వేడుకలను చేసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. హోలీని రంగుల పండుగ అని అంటారు. భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటారు. పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ లో హోలీ పండుగను వసంతోత్సవ పండుగ అంటారు. హిరణ్య కశ్యపుని చెల్లెలైన హోలీక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హోళిక దహనం అంటారు. హోరిక అనే రాక్షసి ప్రహల్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవ లీలతో తప్పించుకుంటాడు. అందుకే భోగిమంటలు వేస్తారు. హోలిక ఈ మంటలలో దహనం అవుతుంది. విష్ణువు కు పరమ భక్తుడైన ప్రహల్లాదుడు అతని అపార భక్తులతో ఎలాంటి గాయాలు కాకుండా తప్పించుకుంటాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోలిక దహనాన్ని కామ దహనము అని అంటారు. వసంత కాలంలో ఈ పండుగ వస్తుంది. హిరణ్య కశ్యపుడు తన కుమారుడైన ప్రహల్లాదుడుని చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ప్రహ్లాదుడు విష్ణువు భక్తుడు కావడంతో ఎలాంటి హాని జరగలేదు. హిరణ్య కశ్యపుడు సోదరి అయిన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ప్రహ్లాదుడిని ఆజ్ఞాపించాడు. మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడంతో ఎలాంటి హాని జరగలేదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు ప్రారంభం కాగానే అందరూ చూస్తుండగానే హోలిక శాలువా ఎగిరిపోవడంతో ఆమె దహనం అవుతుంది. సదరు శాలువా ప్రహల్లాదుడికి కప్పడంతో ఎలాంటి హాని జరగలేదు. హోళిక మంటల్లో కాలిపోవడంతో హోలీ పండుగ జరుపుకుంటారు. హోలీ సందర్భంగా ప్రజలు పండుగ ప్రాధాన్యతను తెలుసుకున్నారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్స్, వివిధ పార్టీల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇది ఇలా ఉండగా సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకున్న పండుగ హోలీ. స్నేహం, ఆత్మీయతకు చిహ్నాం హోలీ పండుగ. ఈ వేడుక బృందావనం, అయోధ్య, కాశి తదితర పుణ్యక్షేత్రాలు వైభవంగా చేసుకుంటారు. వారణాసిలో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. పూర్ణచంద్రుడు పాల కడలి నుంచి ఉదయించాక శ్రీ మహాలక్ష్మి ఆవిర్భవించిందని అంటుంటారు. దేవతలను ఊయలలో ఉంచి కొలిచే పండుగగా కూడా పేర్కొంటారు. బెంగాల్, ఒడిస్సా రాష్ట్రాలలో బాలకృష్ణుడిని ఊయలలో ఉంచి ఆరాధిస్తారు. లక్ష్మీనారాయణ పూజకు, శివారాధనకు, దేవి అర్చనకు కూడా పాల్గొన్న పూర్ణిమ ముఖ్యమైందని శాస్త్రం చెప్తుంది. పుణ్య నది స్థానం, దానాలు చేయటం మంచిది అంటారు. ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించటంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు.

## ముఖహాజరు లేకపోతే.. ఉపాధి గల్లంతే



**నడికుడ,మార్చి 03(ప్రభత వార్త) :** ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా కూలీలకు ముఖ హాజరు (ఫేషియల్ అథన్టికేషన్) ప్రవేశపెట్టింది. మార్చి 2వ తేదీ నుంచి ఈ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. దీంతో సోమవారం నుంచే ఈ నూతన విధానం అమల్లోకి వచ్చింది.ఈకేవైసీ ఉంటేనే పనులకు...గతంలో ఉపాధి హామీ పనులు చేసేటప్పుడు జాబ్కార్డులో ఒకరుంటే వారికి బదులు మరొకరు పనులకు వెళ్లి మస్టర్లో దొంగ సంతకాలు చేసేవారు దీని వల్ల నిధులు దుర్వినియోగం అయ్యేవి. పనులకు హాజరయ్యే ప్రతి కూలీకి ఈకేవైసీ చేసి దాన్ని సక్రమంగా అమలు చేస్తే అక్రమాలకు పూర్తిగా స్వస్తి పలికే అవకాశం ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ఈ విధానాన్ని ప్రవేశపెట్టాయి. దీంతో ప్రతి కూలీ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అధికారులు తేల్చి చెప్పారు. మండల వ్యాప్తంగా ఈకేవైసీని గత ఏడాది అక్టోబర్ 25 నుంచి ప్రారంభించి ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా జాబ్ కార్డు 9253 ఉండగా 8838 ఈ కేవైసీ పూర్తి అవగా 415 పూర్తి కావాల్సి ఉంది ఇప్పటివరకు 95.51 శాతం పూర్తి చేశారు.ఏ ఒక్కటి మర్చిపోయినా..పనుల వద్ద కూలీలకు ఐడీని క్రియేట్ చేస్తారు. మొదట ఫీల్డ్ అసిస్టెంట్, క్షేత్ర సహాయకులు (టీఏ)లు కూలీల ఫొటో తీస్తారు. పని పూర్తయిన నాలుగు గంటల తరువాత మరొకసారి కూలీల ఫొటో తీస్తారు. దీంతో పనులు పూర్తి చేసినట్లు వారికి సమాచారం అందుతుంది. ఈ నిబంధనల్లో ఏదీ మర్చిపోయినా బిల్లులు జమకావు.

## పోడు రగడ...

**కాల్వపల్లిలో పోడుభూములలో కందకాలకు అటవీశాఖ అధికారుల యత్నం...కాల్వపల్లి పోడు రగడపై అధికారుల మోనం**

**ఫోన్ చేసినా స్పందించని అటవీశాఖ అధికారులు**

**25 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములంటూ అడ్డగింత**

**జీవనాధారమైన భూములను లాక్కోవద్దని గిరిజనుల వేడుకోలు**

**పోడు రైతులపై దౌర్జన్యం ఆపనిపక్షంలో తిరుగుబాటు : బడే నాగజ్యోతి**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**ప్రభుత్వ అండతో అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గిరిజన పోడు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పోడు భూమి సాగుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జేసీబీలతో కందకాలు తవ్వడం సరికాదని పోడు భూమి సాగుదారులు హెచ్చరించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం గిరిజనుల పోడు భూములపై ఫారెస్ట్ అధికారులతో దౌర్జన్యాలకు పాల్పడించడం ఆటవిక చర్య అని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇచ్చి న్యాయం చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల నుంచి పోడు భూములను లాక్కోవాలని చూస్తోందని ధ్వజమెత్తారు.అటవీశాఖ అధికారులు ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గిరిజనుల పక్షాన పోడు భూముల కొరకు కొట్లాడిన మంత్రి సీతక్క చొరవ చూపాలన్నారు.స్థానికంగా జరుగుతున్న ఘటనల పై మంత్రి సీతక్క దృష్టి సారించాలని పోడు రైతులు కోరారు. పోడు రైతులపై దౌర్జన్యం ఆపని పక్షంలో తిరుగుబాటు తప్పదు. బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి.పోడు రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాల్వపల్లిలో 25 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూముల్లో జేసీబీలతో కందకాలు తవ్వేందుకు వచ్చిన అటవీశాఖ అధికారుల తీరునుబడే నాగజ్యోతి ప్రశ్నించారు. స్థానిక ఆదివాసీలు ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, జీవనాధారమైన భూములను లాక్కోవద్దు" అంటూ గిరిజన రైతులు పక్షాన ఆందోళన వ్యక్తం చేశారు.కాల్వపల్లి పోడు రగడపై అధికారుల మోనం.ఫోన్ చేసినా స్పందించని అటవీశాఖ అధికారులు.ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లిలో జరిగిన పోడు భూముల వివాదంపై పూర్తి వివరాల కోసం ప్రభాతవార్త ప్రతినిధి సంబంధిత శాఖ స్థానిక అధికారులను, జిల్లా అటవీ శాఖాధికారిని చరవాణి ద్వారా సంప్రదించారు. అయితే సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదు.ప్రభుత్వం కేటాయించిన అధికారిక చరవాణి నంబర్లకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ, స్థానిక అటవీశాఖ అధికారుల నుంచి స్పందన లేకపోవడం గమనార్హం. జిల్లా స్థాయి అధికారి సైతం కాల్స్ కు స్పందించలేదు.ఒకవేళ వారు సమావేశంలో ఉన్నా, ఘటనపై చిన్న సందేశం పంపినా స్పష్టత లభించేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఘటనపై జిల్లా అధికారుల స్పందన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.





## చంద్రగ్రహణం కాళేశ్వరాలయం మూసివేత...

**నేడు శుద్ధి సంప్రోక్షణ అనంతరం దర్శనాలకు అనుమతి...**

**మహాదేవపూర్, మార్చి 3,** ప్రభాతవార్త కాళేశ్వరం దక్షిణ కాశిగా పిలువబడే శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ప్రధాన ఆలయం,అనుబంధ దేవాలయాలను అర్చకులు అధికారులు, ద్వారా బంధనం చేశారు. మంగళవారం ఉదయం స్వామి వారికి నిత్య పూజ కంకర్యాలు, శివ కళ్యాణం, మహా నివేదన పూజల అనంతరం ద్వారబంధనం చేశారు. నేడు ఆలయ శుద్ధి సంప్రోక్షణ పూజల అనంతరం ఉదయం భక్తులకు యధావిధిగా స్వామివారి, శుభానంద అమ్మవారి దర్శనాలకు అనుమతి ఉంటుందని ఉప ప్రధాన అర్చకులు పనగంటి ఫణీంద్ర శర్మ,తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, అర్చకులు రామకృష్ణ శర్మ, కాకిరాల పవన్ శర్మ, విజయ్ శర్మ, రాజు శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసుల్లో హుషారు నింపిన సీపీ..

**వరంగల్ కమిషనరేట్లో ఘనంగా హోలీ సంబరాలు..**

**హోదాలు మరచి చిందులు వేసిన పోలీస్ అధికారులు..**

**హన్మకొండ బ్యూరో. మార్చి 3.(ప్రభాత వార్త)** హోలీ పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. బ్యాండ్ వాయిద్యాల మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు చేశారు. హోదాలు మరచి అందరు కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు,రంగులతో ముంచెత్తారు. అనంతరం పోలీస్ కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పరస్పరం ఒకరికి ఒకరు రంగులు జల్లుకుంటూ పోలీస్ కమిషనర్ దంపతులతో పాటు అధికారులు, సిబ్బంది తీన్మార్, నాగిన్ డాన్స్ స్టెప్పులతో నృత్యాలు చేస్తూ సాంప్రదాయ పద్ధతిలో ,ఆనందోత్సాహాల నడుమ హోలీ పండుగ వేడుకలను జరుపుకుంటూ అధికారులు, సిబ్బందికి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, హోలీ పండుగ సౌహార్దం, సోదరభావం మరియు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డీసీపీ సురేష్ కుమార్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు, ఆర్. ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పలువురు పోలీస్ పాల్గొన్నారు.



## సురక్షితంగా,సాంప్రదాయబద్ధంగా హోళీ జరుపుకోవాలి

దుగ్గొండి,మార్చి 3,ప్రభాతవార్త



దుగ్గొండి మండలం ప్రజలకు పోలీసు శాఖ కీలక సూచనలు చేశారు. హోళీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవాన్ని పాటిస్తూ జరుపుకోవాలని ఎస్సై రణధీర్ రెడ్డి అన్నారు. పర్యావరణ హితమైన సహజ రంగులను మాత్రమే వినియోగించాలి. ఇతరుల అభిమతానికి విరుద్ధంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. హోళీ చందా పేరుతో బలవంతపు వసూళ్లు చేయరాదు, అలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటాము. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడును. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, అతివేగంగా వాహనాలు నడుపరాదు, మైనర్లు వాహనాలు నడుపరాదు. అలాగే చెరువులు, కుంటలు, కాలువల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. శాంతి, వాతావరణంలో హోళీ పండుగను సురక్షితంగా జరుపుకుని పోలీసు శాఖకు సహకరించాలని అన్నారు. దుగ్గొండి మండల ప్రజల అందరికీ హోళీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబరానంటిన హోళీ పండుగ సంబరాలు



నల్లబెల్లి,మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో హోళీ పండుగ వేడుకలు అంబరాన్ని అంటాయి. మంగళవారం హోళీ పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో యువత మహిళలు ఒకరికి ఒకరు రంగులు పూసుకొని ఆనంద ఉత్సవాల మధ్య హోళీ పండుగ జరుపుకున్నారు. ప్రతి గ్రామం ఇంద్రధనస్సు విరసిల్లినట్టు రంగుల మయంగా మారింది. మండల కేంద్రంలోని అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు యువత బాల బాలికలు హోళీ సంబరాల్లో మునిగితేలి రాజకీయాలకు అతీతంగా పండుగ వాతావరణం జరుపుకున్నారు. మొత్తంగా మండలంలోని మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో హోళీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.

## దేవాలయాల మూసివేత



నల్లబెల్లి,మార్చి 3,ప్రభాతవార్త

మంగళవారం సంపూర్ణ గ్రహణం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం తో పాటు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభయ నాగేంద్ర స్వామి దేవాలయం మండలంలోని గుండ్లపాడు రాజరాజేశ్వర స్వామి దేవాలయం మేడపల్లి సీతారామచంద్రస్వామి దేవాలయం రాజరాజేశ్వర స్వామి దేవాలయం కొండాపూర్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం మూసివేశారు. దేవాలయంలో అర్చకులు మంగళవారం వేకువ జామున ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం తలుపులు మూశారు. అనంతరం రాత్రి 7:30 గంటలకు దేవాలయాన్ని తెరిచి దేవాలయ శుద్ధి సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టి దేవత మూర్తులను శుద్ధి చేసి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. మళ్లీ దేవాలయాన్ని మూసివేశారు. బుధవారం ఉదయం నుండి యధావిధిగా ఉచ్చావ విగ్రహాలకు మూలవిరాట్లకు దేవత మూర్తులకు పూజలు కొనసాగుతాయని ఆయా దేవాలయాల పూజారులు ధర్మకర్తలు తదితరులు పేర్కొన్నారు.

## కాల్వపల్లి బ్రిడ్జి నిర్మాణాలను పరిశీలించిన ప్రభుత్వ విప్



రాజాపేట, మార్చి 3 ప్రభాతవా

రాజాపేట మండలం కాల్వపల్లి పొట్టిమర్రి మధ్యన నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అధికారులకు కాంట్రాక్టర్లకు తగు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ విప్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, చల్లూరు ఉపసర్పంచి బొంత సుధాకర్ కాల్వపల్లి ఉపసర్పంచి కళ్లెం పాండు, రాజాపేట ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్, డాక్టర్ చింతల రవికుమార్, రఘునాథపురం మాజీ సర్పంచి గాడిపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం



నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:

మండలంలోని రామాపురం గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా, ఘనంగా జరిగింది. నడిగూడెం, మునగాల మండలాలలోని పలు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించి భగవంతుడు కృపకు పాత్రులు అయ్యారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అర్చకులు ఎంతో నిష్టతో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారి కళ్యాణం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## మండలంలో ఘనంగా హోళీ



నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో హోళీ వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పిల్లలు పెద్దలు రంగులు చల్లుకుని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామ వీధులన్నీ రంగులతో నిండిపోయాయి. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, రామాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం, సిరిపురం, వల్లపురం, చెన్నకేశవపురం తదితర గ్రామాలలో హోళీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పలువురు ప్రజాప్రతిని ధులు హోళీ వేడుకల్లో ఆ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున హోళీ సంబరాల్లో పాల్గొన్నారు న్నారు.

## శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ

నడిగూడెం, మార్చి 3, ప్రభాతవార్త:




## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం.

## . జెన్‌కో పంప్ హౌస్ సంపులో పడి మృతి...

కాటారం, మార్చి 3, ప్రభాతవార్త



బైక్ నియంత్రణ కోల్పోయి వాటర్ సప్లై సంపులో పడి ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళ్తే.. మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన పొలం రాజేందర్ (21) కూలి పని చేసుకుంటూ జీవనాన్ని సాగించేవాడు. మార్చి 1 ఆదివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన హోండా షైన్ మోటార్ సైకిల్‌పై ఇంటి నుండి బయలుదేరినాడు. ఆ తర్వాత రాజేందర్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఫలితం లేకపోయింది. మంగళవారం తెల్లవారుజామున సుమారు 8 గంటల సమయంలో, కాటారంలోని జెన్‌కో కార్యాలయం ముందున్న వాటర్ సప్లై సంపులో రాజేందర్ మృతదేహం తేలి ఉండటాన్ని అతని మేనమామ జంబుల బాపు గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు మరియు పోలీసులకు సమాచారం అందించారు. రాజేందర్ ప్రయాణిస్తున్న బైక్ నియంత్రణ కోల్పోయి సంపులో పడిపోవడం వల్లనో, లేదా గుర్తుతెలియని వాహనం ఏదైనా ఢీకొట్టడం వల్ల ఎగిరి సంపులో పడి మరణించి ఉంటాడని భావిస్తున్నారు. ఘటనా స్థలంలోనే రాజేందర్ మోటార్ సైకిల్ కూడా లభ్యమైంది. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. చేతికి అందిన కొడుకు అకాల మరణం చెందడంతో సూరారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## హోళీ వేడుకల సంబరాలు



తల్లాడ, మార్చి 3, ప్రభాతవార్త

మండలంలోని మల్లారంలో..ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భుక్యా అంజయ్య ఇంటి వద్ద హోళీ వేడుకల సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, గుర్రం శ్రీను, కటికి కిరణ్‌కుమార్, గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ అంజయ్య, ఏ. నరసింహారావులు



సంబరాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

మల్సూరుతండాలో...

ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ నాయక్ ఆధ్వర్యంలో హోళి సంబరాలు అంబరాన్నంటాయి. డిజే సౌండ్స్‌తో గిరిజన పాటలు పాడుకుంటూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

---

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. జనం ఎండ తీవ్రతకు తట్టుకోలేకపోతున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. పుచ్చకాయలను విపరీతంగా కొనుగోలు చేస్తున్నారు. జ్యూస్ సెంటర్లు గ్రామాలు, పట్టణాల్లో ప్రారంభిస్తున్నారు. వేసవిలో ఉపాధి కలుగుతుంది. దాహార్తిని తీర్చుకునేందుకు ప్రజలు జ్యూస్ తాగక తప్పడం లేదు.

# అంకుషాపూర్‌లో అగ్ని ప్రమాదం

### మూడు ఎకరాల గడ్డివాము దగ్ధం..



**కాటారం, మార్చి 3, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక రైతుకు చెందిన పశు గ్రాసం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన రైతు జనగామ రాజేష్ కు చెందిన సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలోని గడ్డివాము ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. మంటలు వేగంగా వ్యాపించడంతో గడ్డివాము మొత్తం నిమిషాల వ్యవధిలోనే మంటల్లో చిక్కుకుంది. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో తనకు సుమారు రూ. 30,000 వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు రాజేష్ కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో కష్టపడి పశువుల కోసం నిల్వ చేసుకున్న గడ్డి అంతా బూడిద కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు పక్కనే ఉన్న ఇళ్లకు లేదా ఇతర గడ్డివాములకు వ్యాపించకుండా సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ సిబ్బంది సమయస్ఫూర్తిని గ్రామస్థులు అభినందించారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతును ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

# నర్సింగపూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు...



**మహాముత్తారం, మార్చి 3, ప్రభాతవార్త** మహాముత్తారం మండలంలోని నర్సింగపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఎన్నెం సునీత నరేష్ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, సి.సి. రోడ్ల నిర్మాణం, తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మంత్రికి వివరించారు. ముఖ్యంగా నిధుల కొరత వల్ల ఆగిపోయిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రత్యేక గ్రాంట్లు మంజూరు చేయాలని కోరారు. సర్పంచ్ విన్నపాన్ని సానుకూలంగా స్వీకరించిన మంత్రి శ్రీధర్ బాబు, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. నర్సింగపూర్ గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని, అభివృద్ధి పనులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. తమ విన్నపంపై తక్షణమే స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినందుకు సర్పంచ్ సునీత నరేష్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని, ఈ క్రమంలో మంత్రి సహకారం మరింత స్ఫూర్తినిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాటారం సబ్ డివిజన్ డీజే సౌండ్స్ అసోసియేషన్ ఏర్పాటు...

### అధ్యక్షుడిగా ముక్కెర వినోద్ ఏకగ్రీవ ఎన్నిక..



**కాటారం, మార్చి 3, ప్రభాతవార్త** కాటారం సబ్ డివిజన్ పరిధిలోని డీజే ఆపరేటర్ల సంక్షేమం మరియు హక్కుల రక్షణ కోసం నూతనంగా డీజే సౌండ్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని ఏవీఎస్ కన్వెన్షన్ హాల్ లో సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల డీజే నిర్వాహకులతో భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమైక్యంగా మండలాల డీజే నిర్వాహకులు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం మరియు మల్హార్ మండలాలకు చెందిన డీజే మరియు సౌండ్ సిస్టమ్స్ యజమానులు ఈ సమావేశానికి హాజరయ్యారు. తమ వృత్తిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తూనే ఉపాధిని కాపాడుకోవడానికి ఒక బలమైన వేదిక అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో బాధ్యతలు స్వీకరించారు అధ్యక్షులుగా ముక్కెర వినోద్ (కోర్లకుంట), ఉపాధ్యక్షులుగా పొట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంట వంశీ, కోశాధికారిగా తూర్పాటి మధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ముక్కెర వినోద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని డీజే ఆపరేటర్లందరూ ఐకమత్యంతో ఉండి, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన డీజే యూనియన్ సభ్యులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను సంరక్షించడం అందరి బాధ్యత..

### కాటారం ఎఫ్ఆర్ఓ స్వాతి

### కాటారంలో ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం..



**కాటారం, మార్చి 3, ప్రభాతవార్త** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కాటారం అటవీ క్షేత్ర సిబ్బంది ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. వన్యప్రాణుల సంరక్షణ, ప్రకృతి సమతుల్యతలో వాటి ప్రాముఖ్య తను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాటారం అటవీ క్షేత్రాధికారిణి జె. స్వాతి మాట్లాడుతూ.. అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. అడవులు ఉంటేనే వన్యప్రాణులు ఉంటాయని, వన్యప్రాణులు సురక్షితంగా ఉన్నప్పుడే పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని పేర్కొన్నారు. వన్యప్రాణుల వేట చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడటంలో ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుండి మండలకేంద్రంలోని పురవీధుల గుండా సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించి వన్యప్రాణుల రక్షణపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లు హెచ్. సురేందర్, జె. శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ ఇ. అర్చన, బీట్ ఆఫీసర్లు సంజీవ్, రాజ్ కుమార్, మోనకౌసర్ మరియు బేస్ క్యాంప్ సిబ్బంది అంజి, బాబు, మల్లయ్య, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.






# సీఏ పూర్తి చేసిన సాయి గిరిధర్‌కు ఘన సన్మానం..

మహదేవపూర్, మార్చి 3, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతి సిబ్బంది కేసర్ సింగ్ కుమారుడు సాయి గిరిధర్ చార్టెడ్ అకౌంటెంట్ (సీఎ) పరీక్షలో విజయం సాధించిన సందర్భంగా సర్పంచ్ హసీనా బాను, ఉపసర్పంచ్ మరియు గ్రామపంచాయతి సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ని యువతలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. సర్పంచ్ హసీనా బాను అభినందనలు తెలియజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బాను మాట్లాడుతూ... చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) పూర్తి చేయడం చాలా కష్టం, కఠినమైన ప్రయాణం. సాయి గిరిధర్ పట్టుదల, కృషి, నిబద్ధతతో ఈ విజయాన్ని సాధించడం మన గ్రామానికి గర్వకారణం అని అన్నారు. ఆయన తల్లిదండ్రులు కేసర్ సింగ్ కి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. గ్రామ యువత కూడా సాయి గిరిధర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపినిచ్చారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను అని అభినందించారు. ఈసన్మాన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు అందరూ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ సందర్భాన్ని స్వాగతించి, సాయి గిరిధర్ విజయాన్ని ప్రశంసించారు.

# మహదేవపూర్‌లో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు...

మహదేవపూర్, మార్చి 3, ప్రభాతవార్త




ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని మహదేవపూర్ డివిజన్ మహదేవపూర్ రేంజ్ పరిధిలో మంగళవారం భారీ అవగాహన కార్యక్రమం మరియు బైక్ ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణుల ఆవశ్యకతను చాటిచెబుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెగడపల్లి రేంజ్ ఇన్‌ఛార్జ్, ఐ.ఎఫ్.ఎస్ (ట్రైనీ) అధికారి అశ్ చంద్ర శేఖర సింఘాల్ మరియు మహదేవపూర్ ఎఫ్.డి.ఓ ఎం. సందీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని, వాటిని వేటాడటం చట్టరీత్యా నేరమని ప్రజలకు వివరించారు. అడవుల సంరక్షణతోనే వన్యప్రాణుల మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ వన్యప్రాణుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో అటవీ శాఖ సిబ్బంది మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహదేవపూర్ పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వన్యప్రాణుల రక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ రేంజ్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విహారమా..వ్యవసాయమా ?

**దొంతికుంటలో మంజూరైన పనుల క్యాటగిరి ఏమి**

**పర్యాటకమైతే సాగునీటి చెర్వు నాశనం**

**దీన్ని ఏం చేయదల్చుకున్నారు**

**ఈ నిధులతో ఎజి కాలేజ్‌దాకా రోడ్ విస్తరించొచ్చు**

**నిండా నీరుండగా పూడిక అంచనాలెప్పుడు తీశారు**

**ఇంజనీర్ల "ప్రీలెవెల్స్" వివరాలు బయటపెట్టాలి**

**వాటర్ అన్లోడ్ చేయకున్నా సిల్ట్ తీయొచ్చు**

**ఇరిగేషన్ వారు శ్వేతపత్రం విడుదల చేయాలంటూ డిమాండ్లు**

అశ్వారావుపేట/ప్రభాతవార్త

కొద్దిరోజులుగా పట్టణంలోని ప్రధాన సాగునీటి వనరైన (వాటర్‌బాడీ) దొంతికుంట పై సాగుతున్న రభస తెలియంది కాదు. కాగా ఇప్పుడు ఈ అంశంమీద మరో సరికొత్త సాంకేతిక సంశయాలు రైతుల మెదళ్ళను తొలిచేస్తున్నాయి. ఉపోద్ఘాతం లేకుండా నేరుగా విషయంలోకి వచ్చేస్తే..,ఇప్పుడేదైతే ఈ రిజర్వాయర్ ని అభివృద్ధి చేయడానికి రూ.5కోట్ల మంజూరీ తెచ్చామని చెబుతున్నారో.,ఆ ఖర్చుని లేదా ఆ సివిల్‌వర్కుల్ని సంబంధిత నీటిపారుదల శాఖ వారు ఏ క్యాటగిరికి వెచ్చించాలనుకుంటున్నారో వెల్లడించాలంటూ పట్టణంలో డిమాండ్లు పుట్టుకొస్తున్నాయి. క్యాటగిరి అంటే ఇందులో రెండున్నాయట. ఒకటి విహార అవసరాలకా లేక సాగునీటి చెరువు సామర్థ్యాన్ని పెంచడానికా అనే దానికి స్పష్టత ఉండాలంటున్నారు.

============

పర్యాటకమైతే సాగునీటి వనరు నాశనమే

===========

నిజమే ఓ సాగునీటి వనరుని మరింత బలోపేతం చేయడానికి అంటే దానిలోని పూడిక తీయడం, తూములు బాగుచేయడం, క్యాచ్‌మెంట్ ఏరియాని సమర్ధవంతంగా తయారుచేయడం వంటి పనులన్నమాట. సహజంగా నీటిపారుదల విభాగంలో ఈ వర్కులు నిత్యకృత్యం. మనందరికీ తెలుసును దీన్నే "మైంటెనెన్స్" అంటారు. ప్రతీ దాంట్లో ఈ ప్రక్రియ సర్వసాధారణం. కానీ ఈరోజున దొంతికుంట చెర్వు అభివృద్ధి పేరిట ఇరిగేషన్ వారు తయారుచేసిన ప్రాథమిక అంచనాలను పరిశీలించినప్పుడు ఇది ఖచ్చితంగా "విహారఅవసరాలకోసమే" అనేది సుస్పష్టం. దీనిపేరే మినీట్యాంక్‌బండ్. పైగా చెర్వు చుట్టూతా వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని ఎంఎల్ఎ ఆదినారాయణే ఇటీవల మున్సిపల్ ఎన్నికల వాగ్ధానంలో ప్రబలంగా చెప్పారు. సెంట్రల్ లైటింగ్, ఐల్యాండ్ అభివృద్ధి, ఎంట్రీ అండ్ ఎగ్జిట్ ఆర్చ్‌లూ అబ్బో ఇలాంటి "సాగునీటి అభివృద్ధేతర" అంచనాలన్నీ ఇందులో ఉన్నాయి. ఓ ముగ్గురు రాష్ట్ర స్థాయి బడా కాంట్రాక్టర్లు ఇదే విషయాన్ని ప్రభాతవార్త తో ఇష్టాగోష్ఠిగా ముచ్చటిస్తూ అసలు రహస్యాన్ని బయటపెట్టారు. కేవలం విహార అవసరాలకోసమే అభివృద్ధి అయితే.,సాగునీటి చెర్వు స్వరూపం మారిపోతుందని, అదే వాటర్‌బాడీ స్ట్రెన్క్తెన్‌కి ఖర్చుపెడితే ఆ సాగునీటి చెర్వు పర్యాటకానికి పనికిరాదని, ఈ మౌలిక సూత్రం "దొంతికుంట భవిష్యత్తుని" నిర్ధారిస్తుందని వారు చెప్పడం చూస్తే ఎంతటి ప్రమాదకర పరిస్థితి కనిపించకుండా కమ్ముకుంటున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకనే పట్టణ పౌరులంతా ఇరిగేషన్ అధికారుల్ని చేస్తున్న డిమాండ్ ఇదే. సాగునీటి చెర్వు భౌగోళిక స్వరూపాన్ని మార్చేసి చరిత్రహీనులుగా మారాలని బహుశా ఎవరూ కోరుకోరేమో చూద్దాం.

=================

నిండా నీరుండగా పూడిక అంచనాలెప్పుడు తీశారు ?

=============

దొంతికుంటలో తాజా అభివృద్ధిగా చెప్పబడుతున్న (చేయబోతున్న) పనుల విషయంలో ఇరిగేషన్ ఇంజనీర్లు ఒక ప్రధాన ప్రశ్నకు సమాధానం చెప్పాలి. చెర్వులో పూడిక కోసమంటూ పెద్ద ఎత్తున నిధులను ఎస్టిమేషన్‌లో పెట్టారు కదా. ఈచెర్వు ఎప్పుడూ కూడా పూర్తిగా ఎండి అడుగు బయటపడ్డ సందర్భాలు ఉండవు. ఎందుకంటే 5 అడుగుల మేర "డెడ్‌స్టోరేజ్" ఉంటుంది. ఇలాటి పరిస్థితుల్లో నీటి అడుగున సిల్ట్ ఏమేరకు పేరుకున్నదో.,దాన్ని ఏవిధంగా అంచనావేశారో ఇంజనీర్లు సూటిగా సమాధానం చెప్పాలి. ఉజ్జాయింపుగా తీశామని సమర్ధించుకోవచ్చు. నాలుగైదేళ్ళక్రితమే మిషన్‌కాకతీయ పథకంలో ఈ చెర్వులో పూడిక తీశారా లేదా. మరి ఇంతలోనే అంత పూడిక పేరుకుపోయిందా ఏమి. నీటి అడుగున పేరుకుపోయిన పూడిక ని కూడా అంచనావేసే అధునాతన పద్ధతులూ అందుబాటులో ఉన్నాయి. "మెరైన్ ఇంజనీరింగ్ లేదా డైవింగ్ ఎక్స్‌పర్ట్ కాంట్రాక్ట్" విధానాల ద్వారా ఇది సాధ్యమే. పోనీ అలాంటి సబ్‌మెరైన్ ఇంజనీరింగ్ ద్వారా నీటి అడుగున ఉన్న సిల్ట్ అంచనా వేశారా., అసలు పూడిక విషయంలో మీవద్ద ఉన్న స్పష్టమైన ఎస్టిమేషన్లేమిటో బయట పెట్టాలి. "ప్రీలెవెల్స్" వివరాలు మీవద్ద సిద్ధంగా ఉన్నాయా లేదా. నీటిని మొత్తం తోడిపారబోశాక ఈ ప్రీలెవెల్స్ అందుబాటులో ఉంటాయని మీరు చెప్పవచ్చు. మరైతే ముందస్తు అంచనాలు ఏవిధంగా తయారు చేశారో వివరించాల్సి ఉంటుంది.

============

ఈ డబ్బుతో ఎజి కాలేజ్‌దాకా రోడ్ విస్తరించవచ్చు

============

దొంతికుంటకి ప్రస్తుతం రూ.5కోట్లు.,దశలవారీగా అది రూ.10 కోట్లు లేదా ఇంకా ఆపైనే అని ఇంజనీర్లే చెబుతున్నారు. ఇన్నికోట్లు పెడితే ఈ చెర్వులో కనిపించే అభివృద్ధి ఏమిటి, దీన్ని ఎవరు వినియోగించుకుంటారు. రాత్రివేళల్లో దేదీప్యమానంగా లైట్లు వెలిగిపోతాయంటూ కొందరు కాంగ్రెస్ లీడర్లు చంకలు గుద్దుకుంటున్నారు. విద్యుత్ వెలుగుల్ని చూసేస్తే కడుపునిండిపోతుందా. ఈ డబ్బుతో ఖమ్మ రోడ్‌లో ఎజి కాలేజ్ దాకా డివైడర్ సెంట్రల్ లైటింగ్ పెట్టవచ్చు. అలానే రాజమండ్రి వైపు స్టేట్ బోర్డర్ దాకా పొడిగించవచ్చు. ఖమ్మం రోడ్‌లో అయితే కళాశాలల విద్యార్థులు రోడ్ దాటాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ఏక్షణాన ఏవార్త వినాల్సి వస్తుందోనని అందరూ ఆందోళన పడుతుంటారు. తహశీల్దార్, ఎంపిడిఓ , ఎంఎల్ఎ కార్యాలయాలూ ఈదారిలోనే ఉండటం వల్ల ప్రజలు పెద్దఎత్తున ఇటుగా వస్తుంటారు. అందరూ ప్రమాదంలోనే ఉన్నట్లే. ఎన్నేళ్ళుగానే కనిసం బ్యారికేడ్లు పెట్టమని ప్రజలంతా విజ్ఞప్తి చేస్తున్నా గుడ్డి సర్కార్‌కి కళ్ళు కనిపించడంలేదు. అందువల్ల రూ.కోట్లాది ప్రజాధనాన్ని చెర్వులో పోసేకన్నా దాన్ని తీసుకొచ్చి రహదార్ల విస్తరణకో లేదా పట్టణంలో డ్రైన్స్ నిర్మాణానికో ఖర్చుచేస్తే సార్ధకత వస్తుంది. మా ఇష్టం మీరెవరు చెప్పడానికి మేం మోనార్కులం అనేధోరణిలో ఉంటే ఎవరూ చేయగలిగేదేం ఉండదు. కాలమే ప్రతీదానికీ సమాధానం చెబుతుంది.

---

# మా సర్కార్ బడికి సాటిరాదు ఏ కార్పొరేట్ బడి

**ప్రభుత్వ పాఠశాలలను**

**కాపాడుకోవడం మన అందరి బాధ్యత**

**తల్లిదండ్రులు గ్రామస్థుల**

**సహకారంతోనే మా బడి అభివృద్ధి**

చింతపల్లి,మార్చి3,ప్రభాతవార్త:

"మా సర్కారు బడికి సాటి రాదు ఏ కార్పొరేట్ బడి" అని నినదిస్తూ మండలంలోని అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలగా మండల పరిధిలోని కురంపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి తీర్చిదిద్దారు.కురంపల్లి ప్రాథమిక పాఠశాలలో 2024-25 సంవత్సరంలో కేవలం 47మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా,గత విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని 12 మంది విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లిపోగా 35 మంది మాత్రమే మిగిలారు.2025-26 విద్యా సంవత్సరంలో ౖ అడ్మిషన్లకోసం వేసవికాలంలో ముందస్తు బడిబాట నిర్వహించారు.,గ్రామస్తులు ఉదయమే ఉపాధిహామీ పనులకు వెళుతుండటంతో వారి చెంతకే వెళ్లి ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పిస్తూ నైపుణ్యంగల ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధిస్తారని తెలియజేశారు.లక్షల రూపాయలు పోసి ప్రైవేట్లో చదివించేకన్నా అన్నీ ఉచితంగా అందిస్తున్న సర్కార్ బడిలో చేరాలని కోరారు. గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఓపెన్ ఛాలెంజ్ పేరిట తమ పాఠశాల విద్యార్థులతో ప్రైవేట్ స్కూల్ పిల్లలు తెలుగు,ఇంగ్లీష్, మ్యాథ్స్‌లో పోటీ పడాలని పిలుపునిచ్చారు.తమ పాఠశాల విద్యార్థులకంటే బాగా చదవితే 2వేలు బహుమానం ఇస్తామని, లేదంటే వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సోషల్ మీడియా ద్వారా,బడిబాట ద్వారా చాలెంజ్ చేసి మండలంలోనే అత్యధిక అడ్మిషన్లు పొందిన పాఠశాలగా నిలిపారు ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి.



తాను వచ్చిన విద్యా సంవత్సరంలో విద్యార్థుల తల్లిదండ్రుల,గ్రామస్థులతో సమావేశం ఏర్పాటుచేసి పాఠశాలలో గర్ల్స్ టాయిలెట్స్,డ్రింకింగ్ వాటర్,ర న్నింగ్ వాటర్ ఏర్పాటు చేయించి. విద్యార్థులకు ఇంగ్లీష్‌పట్ల ఎక్కువగా శ్రద్ధ తీసుకోవడం వారి స్థాయికి తగినట్లుగా జీకే ఎగ్జామ్స్ నిర్వహించి, చదువులోనే కాకుండా విద్యార్థులలో గల సాంస్కృతిక,ఆటలు,పాటతో అందరి మన్ననలు పొందామని నారాయణరెడ్డి తెలిపారు. డాన్స్ చేసుకోవడానికి స్టేజిని ఏర్పాటి చేయడం జరిగిందని,ప్రస్తుతం ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ కృషితో 20లక్షలతో కాంపౌండ్‌వాల్ నిర్మాణం పనులు జరుతున్నాయన్నారు.

2026 -27 సంవత్సరంలో కురంపల్లి గ్రామంలో ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేట్ పాఠశాల పోకుండా చేస్తామని తెలియజేస్తున్నారు. ( "ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు" అనే నినాదంతో ముందుకు సాగారు,దీంతో 2025 -26 విద్యా సంవత్సరంలో 92మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలోని ఏ ప్రాథమిక పాఠశాలలో లేనంత విద్యార్థులు ఉండడం విశేషం.

అర్హత ,అంకితభావం,అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు సహ ఉపాధ్యాయులు స్థానికులను కోరారు. .మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు ప్రభుత్వం అందించే కొలత ప్రకారం మేనుకు అదనంగా అందిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రాంగణం లోనే కూరగాయలు,ఆకుకూరలు పండించే దిశగా చర్యలు చేపట్టమని విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో మన ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేలాగా చేయడమే తమ వంతు కర్తవ్యమని 2026-27విద్యా సంవత్సరానికి 100మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్ వచ్చే విధంగా కృషి చేస్తామని నారాయణ రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది చైతన్య,ప్రణిత, ఆశరాణి,రాధ,సుజాత,పేర్కొన్నారు.

---

# రైతు భరోసా ఏమాయే.!

## అప్పుల ఊబిలో రైతన్నలు

దమ్మపేట, మార్చి 3 ప్రభాతవార్త:

రైతన్నకు వెన్ను దన్నుగా, పెట్టుబడికి ఆసరాగా ఉండే పంట పెట్టుబడిసాయంపై నీలి నీడలు అలముకుంటున్నాయి. అసలు రాష్ట్రంలో రైతు భరోసా ఏమైందంటూపలువురు సెటైర్లు వేస్తున్నారు. రైతు భరోసా నిధుల కోసం దమ్మపేట మండల రైతాంగం ఎదురుచూస్తుంది. ఏటా వానాకాలం, యాసంగి పంట పెట్టుబడికి అందించే నిధులు ప్రతి సీజన్‌లోనూ ఆలస్యం అవుతూ ఉన్నాయి. ఇటీవల రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల బహిరంగ సభల్లో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు ముగియగానే రైతు భరోసా నిధులు ఇస్తామని ప్రకటించారు. కాని ఎన్నికలు పూర్తయ్యాయి పాలకవర్గాల సైతం కొలువ తీరాయి. అయినా ముఖ్యమంత్రి ప్రకటన మేరకు ఇంతవరకు రైతుల ఖాతాలో నిధులు జమకాలేదు. రైతులకు ఖాతాల్లో ప్రభుత్వం రైతు భరోసా జమ చేయనుందని రెండు రోజులుగా ప్రచారం జరుగుతున్న దీనిపై స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుండి రాలేదు. దీంతో రైతు భరోసా నిధుల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గతంలో బిఆరఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరానికి రూ.5వేల చొప్పున రెండు విడతల్లో అందించింది. గత అసెంబ్లీఎన్నికల్లో ఎకరానికి రూ.15వేలు రెండుసార్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే ఆర్థిక ఇబ్బందులతో ఈ నిధులను ప్రతిఏటా పెంచుతామని మొదటగా ఎకరానికి రూ.6వేలుగా రెండు విడతల్లో రూ.12 వేలను రైతులు ఖాతాలో జమ చేస్తామని చెప్పి గత యాసంగిలో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఆ సమయంలో 10 ఎకరాల పైబడి ఉన్న రైతుల ఖాతాలో డబ్బులు చేయలేదు. ఈ విషయంపై వివిధ కారణాలతో పది ఎకరాల లోపం ఉన్న రైతులను కొందరికి పథకం కింద నిధులు జమకాలేదు. ఈ వానాకాలం సీజన్ లో పంటలను సాగు చేసిన ప్రతి రైతును ఈపథకాన్ని వర్తింప చేయగా కొంతమేర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. అయితే రాష్ట్రంలో వరసగా ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగక ఇటీవల మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాయి. త్వరలోనే ఎంపీటీసీ జడ్పిటిసిఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. ఈ యాసంగి సీజన్‌లో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు విడిచే విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

# 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికకు కార్యాచరణ రూపం

## అర్హులందరికీ సంక్షేమం చేరేలా చర్యలు తీసుకోవాలి

## : సీఎం రేవంత్ రెడ్డి..





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహించనున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమ ప్రధాన అంశాలను అధికారులు సీఎంకు వివరించగా, పలు కీలక సూచనలు చేశారు. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామసభల్లో పథకాల వారీగా ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం చేపడుతున్న మార్పులపై విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను సమీప మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేసి వైద్య సేవలను పటిష్టం చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు సమయానికి చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.

# భక్తుల ఇంటి వద్దకే రాముల వారి తలంబ్రాలు

## తపాల శాఖ ద్వారా సేవలు

## భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ



**భూపాలపల్లి, మార్చి03, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలోని తపాల శాఖ ద్వారా భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ తలంబ్రాలను భక్తుల గృహ ద్వారాల వద్దకు అందజేయటం జరుగుతుందని భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్ పెక్టర్ రామక్రిష్ణ తెలిపారు. తెలంగాణ పోస్టల్ సర్కిల్ శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించే శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలోని పవిత్ర తలంబ్రాలు, ప్రసాదంను రాష్ట్రంలోని పోస్టాపీసుల ద్వారా భక్తుల ఇళ్లకు నేరుగా అందించటం కోసం ఈ సేవ కార్యక్రమంను చేపట్టడం జరిగిందన్నారు.

సేవ పేరు...ప్రసాద వివరాలు...సేవా రుసుము....

1, అంత్రాలయ అర్చన...కళ్యాణ తలంబ్రాలు

భద్రాచల సీతారామస్వామి కళ్యాణ తలంబ్రాలు ప్యాకెట్ ( 1 ముత్యం, కుంకుమ, మిశ్రీ మరియు కాజు గింజలు కలిగి ఉంటాయి) రూ. 450

2, ముత్యాల తలంబ్రాలు

భద్రాచల సీతారామస్వామి కళ్యాణ తలంబ్రాలు ప్యాకెట్ ( 1 ముత్యం కలిగి ఉంటుంది) రూ. 151భక్తులు అవసరమైన రుసుమును ఏ పోస్టాఫీసులో నైనా చెల్లించి ఈ అవకాశంను పొంద వచ్చు. సీతారామ కళ్యాణ మహోత్సవం అనంతరం తలంబ్రాలు స్పీడ్ పోస్ట్ ద్వారా భక్తుల ఇంటికి పంపించటం జరుగుతుంది. ఈనెల 27న కళ్యాణ మహోత్సవంకు హాజరు కాలేని భక్తులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు.

# నాగలక్ష్మీ ఆలయంలో చోరీ

## వరుస దొంగతనాలతో భయాందోళన లు

## పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని వినతి



**ప్రభాత వార్త ఏటూర్ నాగారం మార్చ్ 3:** మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం నాగలక్ష్మి దేవాలయం లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఆలయ తలుపులని పగలకొట్టి అందులో ఉన్న విగ్రహాలు, విలువైన వస్తువులు దొంగలించారు .విగ్రహాల విలువ సుమారు 20,000 రూపాయలు వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. వరుస దొంగతనాలతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీసులు రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహించాలని, దొంగతనాలకు పాల్పడిన దుండగులను త్వరిత గతిన గుర్తించి కఠిన శిక్ష విధించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆనందోత్సవాలతో రంగుల పండుగ

**చిట్యాల, మార్చి 03, ప్రభాతవార్త**



రంగుల పండుగ హోళీ సందర్భంగా చిట్యాల పట్టణంలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే కాలనీలలోని వీధులలో రంగుల కాంతులతో కళకళలాడగా, చిన్నా-పెద్దలు తేడా లేకుండా అందరూ హోళీ వేడుకల్లో పాల్గొన్నారు. కాలనీవాసులు ఒకరికొకరు రంగులు పులుముకుని "హ్యాపీ హోళీ" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. యువకులు డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేయగా, చిన్నారులు రంగుల తుపాకులతో ఆడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పరస్పరం తీపి పదార్థాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ హోళీ పండుగ మనుషుల మధ్య ఉన్న విభేదాలను దూరం చేసి స్నేహభావాన్ని పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు.

# ములుగు వార్త

# మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



మండలంలో రంగుల పండగ హోలీ పండుగను మండల వ్యాప్తంగా ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి పిల్లలు మొదలుకొని పెద్దల వరకు వయస్సు , లింగ బేధం లేకుండా ఒకరినొకరు రంగులు పూసుకుంటూ ఆనందబరితంగా జరుపుకున్నారు. రాజకీయ నాయకులు యువజన సంఘాల సభ్య లు మహిళా సంఘాలు పిల్లలు కేరింతర పడుతూ రంగులు పూసుకుంటూ అవురా అనిపించారు. గ్రహణం కారణంగా కొంతమంది రేపు హోలీ జరుపుకునే అవకాశాలు ఉన్నాయి.

# మంగపేట మండలంలోని ఆలయాల తాత్కాలిక మూసివేత

**మంగపేట మార్చి3, ప్రభాత వార్త.**





మంగపేట మండలం లోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం, కమలాపురం గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీసీతారామ చంద్రస్వామి, హనుమాన్ టెంపుల్, లక్ష్మీగణపతి గుడి, రాజపేట లక్ష్మీపురం లో శ్రీనాగులమ్మ ఆలయం, మండలం. ములుగు జిల్లా బోరునర్సాపురం శ్రీ కోదండ రామాలయం, టైమ్మంపేట, కొత్తపేట, అఖినేపల్లి మల్లారం, రాజుపేట ఒడగూడెం, పాలాయిగూడెం గ్రామాల్లోని ఆలయాలల్లో చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. ఆరాధన.నివేదన చేసి ఉదయం 8.30గంటలకు ద్వారా బంధనం చేశారు. మళ్ళీ బుధవారం ఉదయం తిరిగి సంప్రోక్షణ అనంతరం ఆలయాలల్లో భక్తులకు దర్శనం కల్పించనున్నారు.

# రక్తదాత ప్రాణదాతతో సమానం


**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 03**

రక్తదాత ప్రాణదాత తో సమానం అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి స్వరాభి శ్రీనివాస్ అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకును రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సీనియర్ ఆర్ ఎం పి డా. పాల్వాయి భాస్కర్ రావు అన్నారు. కార్యక్రమంలో డా. పాల్వాయి ప్రసాద్, డా నారాయణ, డా చంద్రమోళి, నగేష్, నగేష్ చారి, పసునూరి యాదిరెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్యాకేజ్ పంపిణికి ఈద్గా కమిటీ ఏర్పాట్లు

**: దేవరకొండ,మార్చి 03, ప్రభాత వార్త :**

దేవరకొండ ఈద్గా,మక్కా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రంజాన్ ప్యాకేజ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీమోద్దీన్, ఎండి ఇలియాస్ పటేల్ లు మంగళవారం వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలనుండి రంజాన్ ప్యాకేజి పంపిణి చేస్తున్నామని, ప్రతి సంవత్సరం వితంతువులకు, వికలాంగులకు, అర్హులైన వారికోసం రంజాన్ ప్యాకేజ్ అందిస్తున్నామన్నారు ఈ ఒక్కో ప్యాకేజీ విలువ రూ.1400 ఉంటుందని,ఇందులో 16 రకాల పండుగ సామాగ్రి ఉంటుందని నగర వ్యాప్తంగా దాదాపు 500 కుటుంబాలకు ఈ ప్యాకేజీ అందిస్తామన్నారు. ఈ ప్యాకేజీకి జకాత్ రూపంలో పలువురు ఆర్థికంగా సహకరిస్తున్నారని వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదములు తెలుపు



తున్నాము. ఈ నెల 15 లేదా 16 న స్థానిక మక్కా మస్జిద్ లో ప్యాకేజీ పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, అబ్దుల్ ఖదీర్, యండి ఖుద్రతుల్లా, ఖాజా మైనోద్దీన్, షబ్బీర్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, ఎండి షకీల్, ఎస్ కె బురాన్, యండి ముజీబ్, మహ్మద్ అఫ్రోజ్, జాఫర్ ఖాన్, ఇల్యాస్ బాబా, యండి ఖైసర్, షఫీ ఉల్లా, ఇస్మాయిల్ అజ్మత్, జాకిర్, ఉన్నారు.

## ఐక్యత సందేశాన్ని అందించే రంగుల పండుగ హోలీ

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ మార్చి 03, ప్రభాత వార్త:** అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా జీవించాలనే ఐక్యతా సందేశాన్ని అందించే రంగుల పండుగ హోలీ సందర్భంగా వేలాది ప్రజల మధ్య అంబరమంటిన వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉత్సాహంగా పాల్గొన్నారు. హోలీ పండుగ పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి ప్రజలకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ రంగుల వసంతోత్సవం ప్రతి ఇంట ఆనందం నింపాలని, ప్రతి హృదయంలో స్నేహం, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ ప్రజలతో కలిసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.

## ఎంజీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ ఉత్సవాలు

**నల్గొండ రూరల్ మార్చి 03, ప్రభాత వార్త:**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం శాఖ ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించ బడ్డాయి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ సాంప్రదాయబద్ధంగా హోలీ పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ మాట్లాడుతూ.. హోలీ పండుగ ఐక్యత, స్నేహ భావానికి ప్రతీక అని తెలిపారు. భేదాభిప్రాయాలను పక్కనబెట్టి విద్యార్థులంతా కలిసిమెలిసి ముందుకు సాగాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మోహన్, అజయ్, మోనేష్, సతీష్, విజయ్, సంపత్, వెంకటేష్, సుధీర్, నగేష్, శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రంగుల కేలి హోలీ

### - నార్కెట్‌పల్లిలో ఉత్సాహంగా సంబరాలు





**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 03** నార్కెట్ పల్లి మండలంలో హోలీ పండుగను రంగుల కేలిగా ఘనంగా జరుపుకున్నారు. గ్రామమంతా ఉత్సాహంతో కళకళలాడగా, చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. వీధులన్నీ రంగుల హరివిల్లులా మారి పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ సర్పంచ్ జెర్రిపోతుల భరత్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాల్లో భాగమయ్యారు. అంతకుముందు సోమవారం రాత్రి కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హోలీ పండుగ మనలో ఐక్యత, స్నేహభావం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పండుగ. ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలి" అని కోరుతూ గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ యువత సంఘాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు సంప్రదాయ వంటకాలు తయారు చేసి పరస్పరం పంచుకున్నారు. పోలీసుల పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పండుగ ప్రశాంతంగా ముగిసింది. మొత్తంగా నార్కెట్‌పల్లిలో రంగుల కేలి హోలీ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరిచిన సందర్భంగా నిలిచింది.ప్రకృతి రంగులతో, మనసులు ప్రేమతో నిండిన ఈ హోలీ పండుగ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరిచింది. "రంగుల హోలీ"గా పేరుగాంచిన ఈ పండుగ మరింత సంతోషం, శాంతి, స్నేహాన్ని అందరికీ అందించాలని ప్రజలు ఆకాంక్షించారు.

## ఘనంగా హోలీ పర్వదిన వేడుకలు

**కట్టంగూర్, మార్చి 3, ప్రభాతవార్త,**



మండల కేంద్రమైన కట్టంగూర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ప్రజలు, యువకులు, కుటుంబ సమేతంగా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వందలాదిమంది కుటుంబ సభ్యులు మహిళలతో సహా, చిన్నపిల్లలతో రంగులు వేసుకుంటూ తమదైన శైలిలో శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, తదుపరి ఆనందము ఐక్యతను స్వాగతించడానికి ఈ హోలీ పండుగను జరుపుకుంటారని నానుడి. కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తరలి వెళ్లి ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

## పారిశుద్ధ్య కార్మికులతో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి హోలీ సంబరాలు

**మేయర్ కు హోలీ శుభాకాంక్షలు తెలిపిన వివిధ ఉద్యోగ సంఘాలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక డివిజన్ ప్రజలు**



**నల్లగొండ, మార్చి 3 ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు హోలీ సంబరాలు నిర్వహించారు. మంగళవారం పారిశుధ్య కార్మికు లంతా తమ విధులు నిర్వహిస్తూ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డికి హోలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు పూశారు.ఈ సంద ర్భంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులందరికీ మేయర్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా వివిధ ఉద్యోగ సంఘాలు, పిఆర్ టియు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్సిపాలిటీలోని వివిధ డివిజన్ల ప్రజలు మేయర్ దంపతులను కలిసి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు.హోలీ సంబరాలను ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

## వార్షికోత్సవానికి ముస్తాబైన దేవాలయం

**చిట్యాల, మార్చి 03, ప్రభాతవార్త** చిట్యాల పట్టణంలోని శ్రీకనకదుర్గా ఆలయం 23వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు అవుతున్నారని చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, గణపతి పూజ, స్వస్తి వాచనం నిర్వహించనున్నారు. అనంతరం మంటపారాధన, దుర్గా హోమం, మంత్రపుష్పం వంటి విశిష్ట కార్యక్రమాలు చేపట్టనున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రసాదం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## హోలీ వేడుకలు

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**

ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారయణ, చిట్యాల అరుణ్,సోగాల అంజి, వాల్గోట్ నరేష్, కట్ట లక్ష్మణ్, బోలుమల్ల సుమన్, కోట రాజేందర్, సొగల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం ఆలయాలు మూసివేత

**భీమదేవరపల్లి: మార్చి 3(ప్రభాతవార్త)**

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని మంగళవారం అర్చకులు ద్వారాబంధనం చేశారు. చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రాతక్కాల పూజ, మహా నివేదన అర్పించి భక్తులకు తాత్కాలిక దర్శనాలను నిలిపివేయడం జరిగిందని ఆలయ ముఖ్య అర్చకులు రాంబాబు తెలిపారు. తిరిగి బుధవారం ఉదయం ప్రాతక్కాలం దేవాలయం అంత శుద్ధి చేసి సంప్రోక్షణ అనంతరం భక్తులకు తిరిగి స్వామివారి దర్శనం యధావిధిగా కొనసాగుతుందన్నారు. వృద్ధులు, కొత్త దంపతులు, గర్భిణీ స్త్రీలు గ్రహణం రోజు ఇంట్లోనే ఉండి స్వామివారిని నమస్కరించుకుంటూ వేడుకుంటూ ధ్యాన పూర్వకంగా ఉంటే మంచిదని తెలియజేశారు. గ్రహణం రోజు ఇండ్లపై గరక గాని దర్భాగాని వేసుకుంటే గ్రహణ దోషమంతా పోయి ఇల్లంతా



శుద్ధవుతుందన్నారు. దైవ రూపేనా, కాలక్రమేనా ఈ గ్రహణాలు రావడం జరుగుతుందని, దైవభక్తి, దానాలు చేసే వారికి ఎలాంటి దోషాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజయ్య, భద్రయ్య, వినయ్ శర్మ, రమేష్ శర్మ, శ్రీకాంత్ ,శ్రావణ్, సందీప్, సిబ్బంది శ్రీధర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో వర్కింగ్ జర్నలిస్టుల ఘన హోలీ సంబరాలు

**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త):**

శాయంపేట మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులు హోలీ పండుగను ఘనంగా, ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు. సహజ సిద్ధమైన రంగులతో ఒకరినొకరు అభినందించుకుంటూ స్నేహభావం, ఐక్యతను చాటారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. విభిన్న రంగుల మధ్య సఖ్యతా సందేశాన్ని పంచుతూ, కలిసిమెలిసి ముందుకు సాగుదామనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గన్ను సంతోష్ కుమార్, దుంపల మహేందర్ రెడ్డి, సామల సూర్య ప్రకాష్, మాలోతు దేవ్ సింగ్, రంగు శ్రీధర్, కొమ్ముల సతీష్ కుమార్, మంత్రి రమేష్ బాబు, తుడుం



రవీందర్, మంత్రి వెంకటేశ్వర్లు, కాళేశ్వరపు నర్సయ్య, బాసని నాగభూషణం, తుడుం క్రాంతి కుమార్, కొత్తపల్లి నవీన్ కుమార్, మునుకుంట్ల వేణు, బత్తుల కార్తీక్, మామిడి ప్రమోద్ కుమార్, బాసని మల్లికార్జున్,కొడిమాల రాజేందర్,బాసని బాలకృష్ణ, ఎండి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా ఈ హోలీ సంబరాలు నిలిచాయని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

## హన్మకొండ వార్త

## రోడ్డెక్కిన మురుగునీరు

**నడికుడ,మార్చి 03 (ప్రభత వార్త):**

మండలంలోని సర్వపూర్ గ్రామంలో మురుగునీరు రోడ్డుపై పారుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. దీంతో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ఎక్కడ మురుగు అక్కడే నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. గ్రామంలోని చింతల రాజయ్య కిరాణం కు వెళ్లే రోడ్డు కావడంతో నిత్యం ప్రజలు ఆ మార్గంలో తిరుగుతుంటారు. దీంతో ఇండ్లలోంచి వచ్చే మురుగునీరు సిమెంటు రోడ్డుపై ప్రవహిస్తూ ఎక్కడ మురుగు అక్కడ నిల్వ ఉంటుంది. సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే ఆ రోడ్డు బురదమయంగా మారుతుంది. దీంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారి ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సైడు కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి



**నడికుడ,మార్చి 03(ప్రభత వార్త )**

:ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామ శివారులోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద దామెర పోలీసస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కొంక అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన బోయిని తిరుపతి (38) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండేవాడు సోమవారం మధ్యాహ్నం ఆటో యూనియన్ సభ్యులతో కలిసి కంటాత్మకూర్ సమ్మక్క సారక్క గద్దల వద్ద విందు ఏర్పాటు ముగించుకొని తిరుపతి తన ఆటోత్స15ౡ2410 ఆటో నడుపుకుంటూ వెళ్తుండగా కౌకొండ గ్రామ శివారు గుట్టల వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు మృతుని తల్లి బోయిని జానకి ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంకా అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శాయంపేటలో బీజేపీ నాయకులు హోలీ సంబరాలు



**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త):**

శాయంపేట మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, హోలీ పండుగ స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కానుగుల నాగరాజు, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, గిద్దమారి సురేష్, ఉప్పురాజు, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు:.

**ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 3**

ꫛ మండలంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత, మహిళలు, చిన్నారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకొని హోలీ సంబరాలు చేసుకున్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలో 5వ వార్డు మెంబర్ తనుగుల సునీత ఆధ్వర్యంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ వేడుకలు నిర్వహించారు. రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు.. ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు..



## శాయంపేటలో ఘనంగా హోలీ సంబరాలు

**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త)**



:శాయంపేట గ్రామ సర్పంచ్ ఉమా రవిపాల్ ఆధ్వర్యంలో హోలీ పండుగను గ్రామ ప్రజలు అత్యంత ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో రంగుల సందడి నడుమ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ఈ సందర్భంగా బ్యాండ్ బాజాలతో అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ ఆకట్టుకుంది. యువత, వృద్ధులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ర్యాలీ అనంతరం మళ్లీ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుని సంబరాలు కొనసాగించారు. ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చి హోలీ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా రవిపాల్ మాట్లాడుతూ హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పండుగ అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల మధ్య స్నేహభావం మరింత బలపడాలని ఆకాంక్షి      ంచారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి రాజేందర్, ఉద్యమ నాయకులు పొడిశెట్టి గణేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముదిరాజ్ సంఘం యువ

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 3**

తిరుమలాయపల్లిచిన్న వయసులోనే తల్లిని దూరం చేసుకున్న చిన్నారులకు రిషి (12), ఆశ్రిత ( 9)చేయూత అందించిన ముదిరాజ్ యువత.. కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన చిక్కుడు రాజు భార్య చిక్కుడు సంధ్యారాణి పాప ఆశ్రిత పేరు మీద 33000 రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ మరియు 15 కేజీల ఆయిల్ కాన్ అందించిన ముదిరాజ్ సంఘం యువత ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు,యువత పాల్గొనారు.

## అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త):**

శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతారని శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతారని శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అంబులెన్స్‌కే అత్యవసర చికిత్స అవసరమా.

<u>వర్ధన్నపేట/మార్చి 03 ప్రభాత వార్త</u>

ఆపదలో ఉన్నవారికి ఆశాదీపంలా నిలవాల్సిన 108 ఎమర్జెన్సీ సర్వీస్ నేడు స్వయంగా ప్రమాదంలో పడింది. వరంగల్ జిల్లా రాయపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న అంబులెన్స్ దుస్థితిని చూస్తుంటే.. ఇది రోగులను కాపాడుతుందా లేక వారితో కలిసి మధ్యలోనే ఆగిపోతుందా అన్న భయం కలుగుతోంది. సాక్షాత్తు ఒక నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ వాహనం సాంకేతిక లోపాలకు చిరునామాగా మారింది.

**వెలుగు లేని ప్రయాణం  గాలి ఆడని గమ్యం**

రాత్రి వేళల్లో అత్యవసరంగా రోగిని తరలించాలంటే ఈ అంబులెన్స్‌లో కనీసం లైట్లు కూడా వెలగడం లేదు. చిమ్మచీకటిలో డ్రైవర్లు ప్రాణాలకు తెగించి వాహనాన్ని నడపాల్సి వస్తోంది. ఇక ప్రాణవాయువు అందించాల్సిన ఆక్సిజన్ సిలిండర్లు కేవలం అలంకారప్రాయంగానే ఉన్నాయి. సాంకేతిక లోపం వల్ల ఆక్సిజన్ అందకపోవడంతో, ఊపిరి అందక కొట్టుమిట్టాడుతున్న రోగుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది.

**గ్లూకోజ్ పైపులే డోర్ లాకులు.**

ఈ వాహనం దుస్థితికి పరాకాష్ట ఏమిటంటే.. అంబులెన్స్ వెనుక తలుపులకు కనీసం లాక్ కూడా లేదు. రోగిని లోపల ఉంచిన తర్వాత తలుపులు తెరుచుకోకుండా ఉండటానికి సిబ్బంది గ్లూకోజ్ బాటిల్స్ కు వాడే పైపులను వాడుతున్నారు. ఆ పైపులతో డోర్లను కట్టి ప్రయాణం కొనసాగించడం చూస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణ ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థమవుతోంది.

**ఎక్కువ మంది ఎక్కితే టైర్ పేలుతుంది డ్రైవర్ల ఆవేదన**

రోగి వెంట ఇద్దరు బంధువులు ఎక్కుతామంటే అంబులెన్స్ డ్రైవర్లు బతిమిలాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టైర్లు అరిగిపోయి ఉన్నాయి, ఒక్కరు కంటే ఎక్కువ ఎక్కితే ఎప్పుడు పంచర్ అవుతుందో.. ఎప్పుడు టైర్ పేలుతుందో తెలియదు అని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో వేగంగా వెళ్లాల్సిన వాహనం, ఎక్కడ ఆగిపోతుందో అన్న భయంతో నత్తనడకన సాగుతోంది.




## కరపత్రాలు విడుదల  ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కేదాసి మోహన్.

<u>గీసుగొండ  ప్రభాతవార్త.</u>

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు  వరంగల్ జిల్లా కాశిబుగ్గ జంక్షన్ లోళీది ల సంక్షేమ పథకాల సాధనకై  జిల్లా కేంద్రంలో ..ఎమ్మార్పీఎస్ జిల్లా వరంగల్ అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కరపత్రలు విడుదల చేశారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా మార్చి 30న నిరాహార దీక్ష మార్చి 9న అన్ని జిల్లా కలెక్టర్లకు సంక్షేమ పథకాల అమలుకై మెమోరాండాలు ఇవ్వాలి అని పిలుపునిచ్చారు. మార్చి 30న ఇందిరా పార్క్ లో జరిగే నిరాహారదీక్షకి ఇందిరాపార్క్ కి తరలిరండి పిలుపునిచ్చారు.30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం వేలాది మంది త్యాగాలు అలుపెరుగని పోరాటం అలుపెరుగని ఆశయాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ నవతీరం చేసుకున్నది ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అభయా హస్తం ఎక్క? 12 లక్షల ఆర్థిక సహాయం ఏమయింది? నిధులు లేని ఎస్సీ  కార్పొరేషన్ కు చైర్మన్ నియమించారు కానీ ,నిధుల ఊసే లేదు. వీటన్నింటినీ సాధించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆరేపల్లి బాబు మాదిగ,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సురేష్, నర్సంపేట ఇంచార్జ్ ఆకుల పెళ్లి ఉప్పలయ్య, జిల్లా నాయకులు డాక్టర్ చిలపాక బాబు ,బొడిగ తరుణ్  పాల్గొన్నారు.



## రంగుల హోళీతో గీసుకొండ ఉత్సాహం

<u>గీసుకొండ. ప్రభాతవార్త.</u>

గీసుకొండలో హోలీ సంబరాలు రంగుల హరివిల్లు కట్టాయి. గీసుకొండ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువకులు, చిన్నారులు కేరింతల మధ్య హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామం మొత్తం రంగుల తుఫాన్‌లో మునిగిపోయింది. ఉదయం నుంచే సభ్యులు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ, హాస్యాలతో, హర్షధ్వానాలతో పండుగను ఆస్వాదించారు. చిన్నారులు ఆనందోత్సాహాలతో సందడి చేయగా, యువత ఉత్సాహభరిత నృత్యాలతో వేడుకలకు మరింత జోష్ తీసుకొచ్చింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,“హోలీ అనేది చెడుపై మంచి గెలిచిన సంకేతం. ప్రజల జీవితాల్లోని కష్టాలు తొలగి, సుఖశాంతులు నెలకొనాలి. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలి” అని ఆకాంక్షి   ంచారు. సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకలో పెద్దలు, యువకులు, పిల్లలు ఒకే వేదికపై కలిసిమెలిసి సంబరాలు జరుపుకోవడం విశేషం. గ్రామంలో సోదరభావం, ఆప్యాయతలు, ఐక్యత వెల్లివిరిశాయి. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు పొగాకు కుమారస్వామి, కర్ణకంటి సత్యనారాయణ, కార్యదర్శి వీరగోని శ్యామ్, కోశాధికారి పసుల శివనారాయణ, కోల ప్రదీప్, పోలీస్ బాబురావు, మూల్క సత్యనారాయణ, పసుల సంపత్, వీరగోని దేవేందర్, దౌడు అనిల్, ప్రభాకర్, గిరి, పాల్గొన్నారు. రంగుల హోలీతో గీసుకొండలో ఆనందం పరవళ్ళు తొక్కింది.





## గంజాయి కేసులలో  నిందితుడికి సంవత్సరం జైలు శిక్ష

<u>ఖమ్మం లీగల్</u>

పెనుబనకుల్లి మండలంనకుచెందిన బోయిన వెంకటరమణ కు గంజాయి కేసులలో సంవత్సరం జైలు  శిక్ష  తో పాటు  10 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి  మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ది 1142025 న వి. ఎం. బంజర పోలీసులు వాహనాలు ను  తనిఖీలు నిర్వహించగా,  నిందితుడు బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుచుండగా అతనిని పట్టుకొని అతని చేతిలో ఉన్న బ్యాగును తనిఖీ చేయగా ఆ బ్యాగులో అక్రమంగా 1 కేజీ  గంజాయి ఉంది.ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి,  కోర్టులో చార్జీషీట ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన  న్యాయమూర్తి  నిందితుడిపై నేరం రుజువు కావడంతో  పై పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్  జమ్ముల శరత్ కుమార్ రెడ్డి  వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ బి. సైదులు , హోంగార్డు యం.డి ఆయుబ్ లు సహకరించారు.




## వరంగల్ నగరంలో ఆలయాలు మూసివేత

<u>వరంగల్ సిటి మార్చి3 ప్రభాతవార్త</u>

చంద్రగ్రహణం సందర్భంగా వరంగల్ నగరం లోని పలు ఆలయాలను మూసివేశారు. వరంగల్ లో ప్రసిద్ధి చెందిన భద్రకాళి అమ్మవారి ఆలయం లో ఉదయం 8:10 గంటల వరకు పూజలు నిర్వహించి ఆలయ ద్వారాన్ని



అర్చకులు మూసివేశారు.మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా భద్రకాళీ ఆలయం తో పాటు వరంగల్ నగరంలోని ప్రముఖ దేవాలయాలను బుధవారం ఉదయం మూసివేశారు. తెల్లవారుజామునే స్వామివార్లకు ప్రత్యేక అభిషేపూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆలయ ద్వారబంధనం చేశారు. బాలనగర్ వేంకటేశ్వర స్వామి ఆలయం,కాశీబుగ్గ కాశీ విశ్వేశ్వరాలయం,సహా ఖిలా వరంగల్లోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామిదేవాలయాల్లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. గ్రహనం అనంతరం రాత్రి 7గంటలకు ఆలయాలు శుద్ధి చేసి తిరిగి బుదవారం రోజున సంప్రోక్షణ పూజలు నిర్వహించి, ఆ తదుపరి భక్తులకు దైవ దర్శనాల కోసం ఆలయ ప్రవేశాలు కల్పిస్తారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో హోలీ సంబరాలు

<u>వరంగల్ సిటి మార్చి3 ప్రభాతవార్త</u>

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి హోలీ సంబరాల్లో వరంగల్ తూర్పు మాజీ



శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ వాణి దంపతులు మునిగి తేలారు. ఆనందోత్సాహాల మధ్య రంగుల పండుగను జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలసి రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ అనేది ఐక్యత, స్నేహభావం,సామరస్యానికి ప్రతి రూపం అని అన్నారు.అనంతరం పార్టీ శ్రేణుల తో కుటుంబ సమేతంగా పండుగా వాతావరణం ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు రంగుల హరివిల్లు లాగా వారి జీవితాలు విరబూయాలని, సంతోషం గా ఉండాలని హోలీ పండుగ సాక్షి   గా కోరుకున్నారు.



# జిల్లాలో ఘనంగా హోలీ సంబరాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణాల్లో వాడవాడన హోలీ సంబరాలను చిన్నాపెద్దా తారతమ్య బేధాలు





లేకుండా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. మంగళవారం చంద్రగ్రహణం ఉండడంతో వేకువజామునుంచే చిన్నారులు యువతీ యువకులు వివిధ రకాలైన రంగులను చల్లుకుంటూ ఉత్సాహంగా హోళీ సంబరాలను నిర్వహించుకున్నారు. హోళీ రోజు మనమంతా చల్లుకునేది కేవలం రంగులు మాత్రమే కాదని, అనురాగం, ఆప్యాయతలు కలగలిపిన పన్నీటి జల్లులని, ఇంద్ర ధనస్సులోని రంగులవలె మీ జీవితాలు ప్రకాశవంతంగా ఉండాలని, ఈ రంగుల హేలీ హోళీ పండుగ జీవితాలను మరింత అందంగా మార్చాలని కోరుకుంటూ ఒకరినొకరు రంగులు చల్లుకున్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు తదితరులు హోళీవేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

- జనగామ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో..:

జనగామ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా నాయకులు భూక్యా వాసునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకులు లకావత్ నరేష్ నాయక్, జీవీఎస్ జిల్లా నాయకులు కుర్ర రాజేందర్ నాయక్, ధరావత్ రాజు నాయక్, ప్రముఖ గిరిజన నాయకులు మాలోతు బిక్కు తదితరులు పాల్గొన్నారు.

## విద్యఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారికి ఆర్థికసాయం అందచేత

**నర్మెట, మార్చి3 ప్రభాతవార్త :**

విద్యఫౌండేషన్, వరంగల్ ఆధ్వర్యంలో చిన్నారి అనారోగ్యానికి ఆర్థికసాయం అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు. నర్మెట మండలం ఆగపేట గ్రామానికి చెందిన రెడ్డబోయిన హారిక ఇటీవల జన్మించిన తన కుమారుడు శశిధరణ్ నిమోనియా బాధపడుతూ గతవారం రోజులుగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని తెలుసుకొన్న విద్యఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, దాతలు కెప్టెన్ కె,రమాదేవి, వేదాంతం లక్ష్మీ, సామాజిక సేవకులు శ్రీవ్యాల్ సహకారంతో వైద్యఖర్చుల నిమిత్తం బాధితుల కుటుంబానికి మంగళవారం రూ.32వేల ఆర్థిక సహాయన్ని అందించి తోడునిలిచారు. గత ఏడాది అక్టోబర్‌లో హారిక భర్త శివకుమార్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో, అప్పటికే ఏడు నెలల గర్భిణిగా ఉన్న హారికకు డిసెంబర్‌లో బాబు జన్మించాడని, ఆ చిన్నారికి నిమోనియా



రావడంతో బాబుకు పూర్తిగా నయంకావాలనే ఆలోచనలో భాగంగా మంగళవారం వారి స్వగృహంలో సహాయం అందించామని మహేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డాక్టర్ పగిడి పాటి రాజు మాట్లాడుతూ చిన్నారికి అవసరమైన సహాయం గ్రామ పక్షాన అందజేస్తామని, సహాయం అందివ్వడానికి ముందుకొచ్చిన ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కలకోట్ల నరేందర్, మిన్నలాపురం విద్యారాణి, వైద్యుల వాణిరాణి, మహ్మద్ రఫితో పాటు గ్రామ ఉప సర్పంచ్ సోక్కం అనిల్ వార్డు సభ్యులు గౌరబోయిన కళ్యాణి రాజు, రాజబోయిన జహంగీర్, కూకట్ల శ్రీకాంత్, కుకట్ల ఉప్పలయ్య, బానోతు మల్లేశం, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ఘనంగా హోలీసంబరాలు



**బచ్చన్నపేట, మార్చి3 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. చిన్నా, పెద్దా అంతా కూడా రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకుంటున్నారు. వీధులు, పల్లెల్లో ఉల్లాస వాతావరణం నెలకొని యువత డీజే పాటలపై నృత్యాలు చేశారు. చిన్నారులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. హోలీ, వసంత పండుగగా, వసంత కాలం, పంటల సీజన్ ప్రారంభాన్ని సూచిస్తుంది. హోలిక దహనం ద్వారా చెడును ఎదుర్కొని మంచిదే విజయం సాధిస్తుందని సూచిస్తారు. హిందూ పురాణాలలో, ప్రహ్లాద భక్తికి అవమానం తెలిపిన హిరణ్యకశిపును, అతని చెల్లి హోలికను ఉపయోగించి ప్రహ్లాదుని చంపేందుకు ప్రయత్నించిన కథను కూడా హోలీ వేడుకల్లో గుర్తు చేస్తారు.

## ప్లాట్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలి

**జనగామ రూరల్, మార్చి3 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కేంద్రంలో జనగామ నుండి దిద్దేడ వరకు నేషనల్ హైవే జాతీయ రహదారి 365/బి బైపాస్‌లో ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు



నష్టపరిహారం చెల్లించాకనే బైపాస్ రోడ్డు పనులు కొనసాగించుకోవాలని తీగుళ్ల రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాధితులు చేస్తున్న రీలే నిరాహార దీక్ష మంగళవారానికి ఏడవ రోజుకు చేరుకున్న సందర్భంగా దీక్షలో తీగుళ్ల రవీందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన బాధితులు కాయకష్టం చేసి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి పిల్లల గురించి గత పదిహేను సంవత్సరాల క్రితం ప్లాట్లు సుమారు 350మంది కొనుగోలు చేసుకున్నారన్నారు. ఇప్పుడు అధికారులు బైపాస్ రోడ్డు వంకతో బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు పనులు ప్రారంభించారని, పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా బాధితులను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇక్కడ ఉన్న సుమారు350 కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.అమీన్న, సత్య, రహీం, కొమురు, రమేష్, వెలంగిని, జగన్మోహన్, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## బస్సులో పోగొట్టుకున్న పర్సు తిరిగి అప్పగింత

### - పర్సులో మొబైల్, తులంబంగారం, ఆధార్‌కార్డు

**జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :**



జనగామ డిపోకు చెందిన ఓ బస్సులో విలువైన పర్సును పోగొట్టుకున్న బాధితులకు తిరిగి కండక్టర్, డ్రైవర్‌లచే అప్పగించినట్లు జనగామ డిపో మేనేజర్ స్వాతి తెలిపారు. ఘటనకు సంబంధించి వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం జగద్గిరిగుట్ట నుంచి జనగామ డిపోకి చెందిన బస్సు టీఎస్ 27జడ్-0036 సర్వీస్ నం. జెబీఎస్8 హన్మకొండకు వెళ్లే సమయంలో ప్రయాణికులు అనంతరెడ్డి వారి కుటుంబంతో సహా స్టేషన్‌ఘనపూర్ లో దిగిపోయారని, ఆ తొందరలో వారుపర్స్ మర్చిపోవడం జరిగిందన్నారు. కాగా, ఆ పర్సులో ఒక మొబైల్‌తోపాటుగా తులం బంగారం, రూ.400నగదు, ఆధార్ కార్డులు ఉన్నాయన్నారు. ఈసందర్భంగా వారి వస్తువులను ప్రయాణీకుడు అనంత రెడ్డి కి తిరిగి ఆ విలువైన పర్సును, నగదుని బస్సు కండక్టర్ డీఎస్.కుమార్, బస్సు డ్రైవర్ కె.రాములు అప్పగించినట్లు తెలిపారు. పోగొట్టుకున్న విలువైన వస్తువులు తిరిగి వారికి లభించినందుకు సదరు ప్రయాణీకులు ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ల నిజాయితీని ప్రశంసిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సంఘటన తెలుసుకున్న జనగామ డిపో మేనేజర్ ఎస్.స్వాతి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## 6నుంచి సదరం క్యాంపు ప్రారంభం

### - స్లాట్‌బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు హాజరుకావాలి

**జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవలో యూడిఐడి వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 6వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం ఈనెల 6 నుంచి 9,11,12,13,18,24,25,26,30వ తేదీలలో ఆర్థో, దృష్టి, వినికిడిలోపం, మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్‌లచే క్యాంపులు నిర్వహించబడుతుందన్నారు. కొత్తవి 292ఉండగా, రెన్యూవల్ 136ఉన్నాయని, మొత్తంగా 428మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్‌కు మీసేవ లో రూ.35లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సై ట్లో కొత్తగా నమోదుచేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్‌కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు, ఫోటో, మీసేవ రసీదుతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్‌నెంబర్ 9866460830ను సంప్రదించాలన్నారు.

## నర్మెటలో హోలీ సంబరాలు



**నర్మెట, మార్చి3 ప్రభాతవార్త :**

నర్మెట మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. చిన్నా, పెద్దా అంతా తారతామ్యం లేకుండా హోలీ పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు గోపగోని శ్రీధర్‌గౌడ్ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు నిర్వహించారు. హోలీతో వాడవాడలో ఉత్సాహ వాతావరణం నెలకొంది. చిన్నారులు వీధి వీధిలో తిరుగుతూ ఉత్సాహంగా కేరింతలు కొడుతూ హోలీవేడుకల్లో పాల్గొన్నారు.




# అద్దె బస్సు డ్రైవర్స్ నూతన వేతన ఒప్పందం



**నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త**

నర్సంపేట ఎయిర్ బస్ డ్రైవర్ ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన జీతభత్యాల విషయంలో యజమానులు, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధుల మధ్య గతంలో చేసుకున్న వేతనాల ఒప్పంద సమయం డిసెంబర్ 2025 తో ముగిసినందున నూతన ఒప్పందం చేసుకోవడానికి డ్రైవర్ యూనియన్ నాయకులు యాజమాన్యాలకు వేతనాల డిమాండ్ నోటీసు ఇవ్వగా జనవరి 2026 నుండి రెండు దఫాలుగా చర్చలు జరిగి ఫైనల్‌గా నర్సంపేట పట్టణంలో కార్మికులకు యజమాలకు మధ్య చర్చల అనంతరం మంగళవారం నూతన వేతనాల ఒప్పందం అగ్రిమెంట్ చేసుకున్నారు. పల్లె వెలుగు డ్రైవర్‌కు 15 రోజులకు వేతనం 18,500,ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ కు 15 రోజులకు వేతనం 20,500, టెంపరరీ డ్రైవర్ కు పల్లె వెలుగు బస్సు కు ఒక రోజుకు 1250 రూపాయలు, ఎక్స్‌ప్రెస్ టెంపరరీ డ్రైవర్ కు ఒక్క రోజుకు 1450 రూపాయలు, దసరా పండుగ సందర్భంగా ప్రతి డ్రైవర్ కు యజమానులు బోనస్ గా 2000 వేల రూపాయలు చెల్లించాలి,క్లీనర్ కు 15 రోజులకు వేతనం 4500 రూపాయలు చెల్లించాలి, ఇట్టి అగ్రిమెంట్ 01-01-2026 నుండి 31-12 -2028 సంవత్సరం వరకు వర్తించనున్నట్లు తెలిపారు. ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి ఇక నుండి ఉన్న వేతనాల పైన 10 పెంచి ఇవ్వాలని, ప్రతి నెల 10వ తారీకు లోపు యజమానులు డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి. అనంతరం డ్రైవర్ యూనియన్ కార్మికులను ఉద్దేశించి ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడల్ మల్లేశం మాట్లాడుతూ ఎయిర్ బస్ డ్రైవర్స్ అందరూ తాము చేయుచున్న శ్రమకు తగిన విధంగా వేతనాలు చెల్లించాలని యాజమాన్యాలైన డిమాండ్ చేస్తూ గత కొద్దిరోజులుగా ఐక్యంగా నిలబడి సంఘటితంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం పోరాడినందుకు వారికి అభినందనలు తెలిపినారు. అలాగే తమ సమస్యలను భవిష్యత్తులో పోరాటాల ద్వారా మాత్రమే పరిష్కారం అవుతాయని, తమ హక్కుల కోసం, తమ సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం కలిసికట్టుగా ఉండి పోరాడాలని తెలిపారు. ఇందులో భాగంగా ఎయిర్బస్ డ్రైవర్ ఓనర్ యూనియన్ ఓనర్స్ లక్కం ప్రభాకర్ నాగశెట్టి ప్రసాద్ దినేష్ రవీందర్ రెడ్డి తదితరు ఓనర్లు పాల్గొన్నారు. హెయిర్ బస్ డ్రైవర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మూడే మల్లేశం,అధ్యక్షులు నల్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కందికొండ రాజు ప్రధాన కార్యదర్శి కట్ల ప్రశాంత్, కోశాధికారి ఎరుకల రాజు, సోడ రంజిత్ కుమారు, రంజిత్, ప్రకాష్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరు డ్రైవర్లు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ఘనంగా హోలి సంబరాలు



**నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త**

నర్సంపేట డివిజన్‌లో ఘనంగా హోలి సంబరాలు నిర్వహించుకున్నారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా యువత పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, వరంగల్ రోడ్డు, పాఖాల మార్గం గుండా హోలి ఆడుతూ రోడ్లపై కేరింతలు కొట్టారు. ఆయా ప్రభుత్వ, ప్రైవైటు సంస్థలైన పోలీసు, రెవిన్యూ, వివిధ పాఠశాలల, కళాశాలల్లో హోలి సంబరాల్లో భాగంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ అలాయ్ బలాయ్‌లు ఇచ్చుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలోని మాదన్నపేట చెరువు, దామెర చెరువు, పాఖాల చెరువు, తదితర చెరువులు కాలువల్లో యువకులు హోలి సంబరాలు నిర్వహించుకున్న అనంతరం ఈతలు కొడుతూ కేరింతలు కొట్టారు. హోలి పండుగలో భాగంగా పలు మధ్యం షాపులు, మాంసం షాపులు కిక్కిరిసాయి.

## సంజీవని ఆశ్రమంలో అన్నదానం



**నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త**

కోడెం కట్టమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా సంజీవని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని కోడెం కనకయ్య సతీమణి కోడెం కట్టమ్మ 5వ వర్ధంతి సందర్భంగా వారి ద్వితీయ కుమారుడు కోడం సారంగపాణి సునీత దంపతులు సంజీవిని ఆశ్రమంలో ఆర్థిక సహాయం తో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్, ఆశ్రమం బాధ్యులు డాక్టర్ అర్చన పెల్లి మోహన్ రావు, ఆశ్రమ సిబ్బంది,ఆశ్రమం విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య యత్నం

**చెన్నారావుపేట,మార్చి 3,ప్రభాతవార్త**

భూ తగాదా విషయంలో కేసు నమోదు కాగా రిమాండ్‌కు తరలిస్తారనే కారణంతో మహిళ ఆత్మహత్య యత్నానికి పాల్పడిని ఘటన చెన్నారావుపేట మండల కేంద్రం ఈర్య తండాలో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈర్య తండాకు చెందిన అజ్మీర రాంధన్, రవి అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా భూమి విషయంలో తాగాదాలు జరుగుతున్నాయి.ఈ విషయంలో పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ చేసినా కుదరకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అన్నదమ్ముల కుటుంభీకులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేష్‌రెడ్డి ఇరు వర్గాలపై కేసు నమోదు చేశారు.రాధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవి భార్య కవితపై కూడా కేసు నమోదైంది.ఎఫ్ఐఆర్ ప్రకారం రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.రిమాండ్‌కు తరలిస్తారనే కారణంతో కవిత ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది.గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## బాబు జగ్జీవన్‌రావు నూతన కమిటీ ఏర్పాటు

**బచ్చన్నపేట, మార్చి3 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో బాబు జగ్జీవన్‌రావు కాలనీలో నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా దత్రపు నరేష్, ఉపాధ్యక్షులుగా గొర్రె దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి సురేష్, కార్యదర్శిగా గడ్డం అచ్చయ్య కోశాధికారిగా జంధ్యాల ప్రవీణ్ కుమార్, గౌరవ సలహాదారుగా కందుల గోపి, నల్ల శ్రీకాంత్, ఇంజ మనోహర్, ప్రత్యేక సలహాదారుగా శ్రీపతి ప్రశాంత్, దత్రపు దేవయ్య నల్ల శ్రావణ్ కుమార్, ఇంజమల్లేష్, శ్రీపతి చిరంజీవి లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు కులపెద్దలు జంధ్యాల ఉమేష్ చంద్ర, గొర్రె చంద్రయ్య, దత్రపులాజర్, నల్ల నరసయ్య, శ్రీపతి యాదగిరి, ఇంజపరశురాములు, నల్ల మహేందర్ శ్రీపతి నరేష్, గొర్రె రాములు, శ్రీపతి మల్లయ్య, జంధ్యాల వెంకటయ్య, కులస్తులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ



**నెక్కొండ,మార్చి 3,ప్రభాతవార్త**

నెక్కొండకి చెందిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి కొల్లి వెంకటరమణ రెడ్డి అనారోగ్య రిత్య మృతిచేందగా వారి పార్తివ దేహన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రిబ్యునల్ సభ్యులు,మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ సందర్శించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ ధోనికలా సారంగపని ,మడిపెల్లి మాజీ సర్పంచ్ బానోతు బాలాజీ నాయక్,ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరి గిరగాని శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా హోలీ వేడుకలు





**చెన్నారావుపేట,మార్చి 3,ప్రభాతవార్త**

హోలి పర్వదిన వేడుకలు మండలంలో మంగళవారం కన్నుల పండుగగా జరిగాయి.ఈ వేడుకను పురస్కరించుకొని గ్రామాల్లో ఉదయం నుండి సందడి నెలకొంది చిన్న పెద్ద అనే వయోభేదం లేకుండా ప్రజలు ఆనందోత్సవాలతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింత కొట్టారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



**నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త**

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిస్తారని కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, శ్రీరామోజు రోజారాణిలు అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని నర్సంపేట 4 అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ,బాలింత స్త్రీలకు సీడీపీవో మధురిమ చేతుల మీదుగా అడ్డగట్ల బిక్షపతి భాగ్య దంపతులు పండ్లు, ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. సీడీపీవో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్ర లబ్ధిదారుల కుటుంబం నుండి ఇలాంటి స్ఫూర్తిదాయకమైన ఆలోచన తీసుకుని పనులు ఆర్థిక సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. స్థానిక సూపర్వైజర్ రమ, అంగన్వాడీ టీచర్ నల్ల భారతి అడ్డగట్ల బిక్షపతి భాగ్య దంపతులు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో మధురిమ, సూపర్ వైజర్ రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, స్థానిక అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి, ట్టీ గౌసియా, ఆయా సునీత, గర్భిణీ బాలింత స్త్రీలు బూస మోనిక, గడ్డం నవనీత, తాళ్లపల్లి లావణ్య, ఆకులపల్లి శ్వేత, పుట్టపాక శ్రావణి, సిద్రా ముజాహిద్, ప్రియాంక,ఆయేషా ఈరం, ఆఫీజ, బల్ల అనూష, జాటోతు మోనిక, బత్తుల రేణుక, బానోతు మానస, పెనుపర్ల హెబ్సిబా, సమ్రీన్, పూజారి దివ్య, అన్నపురెడ్డి హారిక తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

**తల్లాడ,మార్చి 03, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో హోళీ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. డాన్ బాస్కో పాఠశాలలలో కరస్పాండెంట్ ప్రదీప్‌రెడ్డి వంద మంది విద్యార్థుల మధ్య సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల జల్లులతో హోళీ వేడుకల్లో నృత్యాలు చేసుకుంటూ రంగులు చల్లుకుంటూ గడిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఫాదర్ సుందర్, రిజెంట్ బ్రదర్ వినోద్ పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే శ్రీనివాసుడి కళ్యాణం నేడే

*నర్సింహులపేట,మార్చి03 ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రం శివారు ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువుదీరిన శ్రీ పద్మావతి,అలివేలు మంగ సమేత చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర . కళ్యాణం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్మాణ అధికారి వెంకట్రావు చైర్మన్ వేముల జైపాల్ రెడ్డి ..

**ఆలయ చరిత్ర..**


ఇంద్రకీలాద్రి పర్వతంపై శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు నెలవై ఉన్నారని స్థానికులు 1968లోనే గుర్తించారు.నాడే ముందు నిలిచి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు.విగ్రహాలను ప్రతిష్టించారు.అప్పటి నుంచి ప్రతి శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు వారాంతపు జాతర జరుగుతుండడంతో బ్రహ్మోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు.హోలీ పౌర్ణమి రోజున స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు.భక్తుల విశ్వాసంతో రాష్ట్రం నలు మూలల నుండి వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు .బ్రహ్మోత్సవాలకు వీరి సంఖ్య పెరుగుతూ ఉంటుంది.

**నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం**

స్వామివారి కళ్యాణానికి ప్రతి యేటా ఖమ్మం పట్టణానికి చెందిన భక్తుడు తల్లాడ రమేష్ ఉషా లక్ష్మీ మ్ర దంపతులు శాశ్వత బ్రహ్మోత్సవ పువ్వుల అలంకరణ,విద్యుత్ అలంకరణన నిర్వహణ ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ వేముల జయపాల్ రెడ్డి,ధర్మకర్తల మండలి సభ్యులు,కార్యనిర్వహణ అధికారి ఎస్ వెంకట్రావు తెలిపారు.







## వాగ్దానాల కల్వర్టులో ప్రమాదం:
## మంత్రి పొన్నం ప్రభాకర్ హామీలు ఏమాయే?

*భీమదేవరపల్లి: మార్చి 3 (ప్రభాతవార్త)*

ఏడాది క్రితం ముంతా తుఫాన్ సృష్టించిన బీభత్సానికి భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు కొట్టుకుపోయింది. అప్పట్లో ఈ ప్రాంతాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చారు. కేంద్ర బృందం కూడా గ్రామానికి వచ్చి నష్టాన్ని అంచనా వేసి వెళ్ళిందే తప్ప, క్షేత్రస్థాయిలో అభివృద్ధి మాత్రం ఇసుమంతైనా జరగలేదు.



అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కీలక మంత్రులు ఉన్నప్పటికీ, కనీసం ఈ కల్వర్టును బాగు చేయలేకపోవడం పాలకుల నిరక్ష్యానికి అద్దం పడుతోంది. ఏడాది గడుస్తున్నా మరమ్మతుల ఊసే లేకపోవడంతో ఈ కల్వర్టు ప్రస్తుతం నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది.తాజాగా, ఇదే మండలం జిల్లెలగడ్డ గ్రామానికి చెందిన లావుడియా దేవేందర్ సాయంత్రం వేళ తన ద్విచక్ర వాహనంపై వెళ్తూ, ప్రమాదకరంగా ఉన్న ఈ కల్వర్టును గమనించలేక అందులో పడిపోయారు. అదుపు తప్పి పడిపోవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 సాయంతో దేవేందర్ ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గట్ల నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ తీవ్రంగా మండిపడ్డారు. అధికారులు, పాలకులు తక్షణమే స్పందించి కల్వర్టును పునర్నిర్మించాలని, లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## ఘనంగా హోలీ వేడుకలు:.

*ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 3*

మండలంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత, మహిళలు, చిన్నారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకొని హోలీ సంబరాలు చేసుకున్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలో 5వ వార్డు మెంబర్ తనుగుల సునీత ఆధ్వర్యంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ వేడుకలు నిర్వహించారు. రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు.. ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు, పాల్గొన్నారు..



## పారిశుద్ధ కార్మికులతో హోలీ సంబరాలు జరుపుకున్న సందెల.విజయ్ కుమార్

*కాజీపేట్ మార్చి03(ప్రభాత వార్త)*

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట్ మండలం పరిధిలోని 47వ డివిజన్‌లో ఘనంగా హోలీ పండుగ వేడుకలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్,సందెల.విజయ్ పారిశుద్ధ కార్మికులతో కలిసి హోలీ సంబరాలు,జరుపుకున్నారు.రంగుల పండుగను కార్మికులతో కలిసి జరుపుకోవడం ద్వారా వారిపై తనకున్న గౌరవం, అభిమానాన్ని వ్యక్తం



చేశారు.ఈ సందర్భంగా సందెల. విజయ్‌మాట్లాడుతూ,"ప్రతిరోజూ వాడవాడకి, నగరానికి స్వచ్ఛతను అందిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్న పారిశుద్ధ కార్మికులు నిజమైన సేవాదారులు. వారి కష్టపడి చేసే సేవల వల్లనే మన నగరం పరిశుభ్రంగా,అందంగా,కనపడుతుంది. అలాంటి మహోన్నత సేవ చేస్తున్న వారితో కలిసి హోలీ పండుగను జరుపుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.పండుగ రోజుల్లో కూడా విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే కార్మికులనుఅభినందిస్తూ,వారి సంక్షేమం కోసం వారి తరుపున తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు.నగర అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో పారిశుద్ధ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ హోలీ వేడుకల్లో కార్మికులు,స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పరం రంగులు చల్లుకుంటూఆనందోత్సాహాలతో పండుగను,జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో47వ డివిజన్ జవాన్ సాగర్,సుశీల్,సంజీవ, మహేష్,రవి, సంపత్, రాజయ్య,స్వప్న,శాంత,రజిత,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కారేపల్లి లో అగ్నిప్రమాదం. పూరిల్లు దగ్ధం

*కారేపల్లి మార్చి 3 ప్రభాతవార్త*

సింగరేణి మండల కేంద్రంలోని ఇమ్మడి బజారులో మంగళవారం మధ్యాహ్నం రెడ్డి బోయిన ఈశ్వరయ్యకు చెందిన పూరిల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు కానీ, ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా అగ్గిపాలయ్యాయి స్థానికులు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆపివేశారు.

# తొర్రూరు వార్త

## కళ్యాణం కమనీయం..కమణీయం..

### వైభవంగా గోపయ్యస్వామి కళ్యాణోత్సవం

**మొక్కులు చెల్లించుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్.అలరించిన తిరపతమ్మ బోనాలు..**

*నరసింహుల పేట మార్చి 3 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కొలువుదీరిగోపయ్యస్వామి, సహిత లక్ష్మీ మ్రతిరుపతమ్మ తల్లి కల్యాణ మహోత్సవంసోమవారం రాత్రి





అంగరంవైభవంగా జరిగింది. ఆలయం ప్రధాన అర్చకుడు కుమారస్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, పున్యావాచనం, కంకనాథారణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో తలంబ్రాల బియ్యం పురవీధుల్లో ఊరేగించారు.కాగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ కళ్యాణంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు .కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో తిరుపతమ్మ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## జీ ఏ ఎస్ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

*ధర్మసాగర్ మహర్షి 3( ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన జి ఏ ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారపు అజయ్ ఆదాం ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే గంగారపు ఆదామ్ శాంతమ్మ ఫౌండేషన్ ( జి ఎ ఎస్ ఎఫ్ )ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారపు అజయ్ తండ్రి గంగారపు ఆదాం మరణించిన ఆరు నెలలు అవుతున్న సందర్భంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన స్మారకార్థం మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పటల్లోని పేషెంట్లకు ఉచితంగా పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మసాగర్ గ్రామానికి చెందిన పోలమారి బాబు ఎంజీఎం లోని ఈ ఎన్ టి వార్డులో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న సందర్భంలో అతడికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ పోలుమారి గోపాల్ పోలుమారి ప్రవీణ్ పోలుమారి మధు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం,మార్చి3,(ప్రభాతవార్త):
బయ్యారం మండలం వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్‌లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే



సభను జయప్రదం చేయాలని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్కలు పిలుపునిచ్చారు. మంగళవారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసిన తర్వాత అధికారికంగా భారతదేశంలో మార్చి 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. స్త్రీ, పురుష సమానత్వంకై బలమైన మహిళా పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ, వెంకటమ్మ, ఉపేంద్ర, సమ్మక్క, లక్ష్మి, వినోద, సుజాత, ఐలమ్మ, సువార్త, సుజాత, అనూష, విజయ, దుర్గమ్మ,పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హోలీ సంబురాలు

మహబూబాబాద్ టౌన్,మార్చి3,(ప్రభాతవార్త):



హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటి పరిధిలోని 27వ వార్డులో వార్డు కౌన్సిలర్ నిమ్మల మాధవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన, గోర్ సిక్వాడి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి3,(ప్రభాతవార్త):
సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని బీసీ కాలనీలో కర్నావత్ వెంకన్న ఇంటి ఆవరణలో సేవాలాల్, గోర్ సిక్వాడి ఆధ్వర్యంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంజారా సాంప్రదాయ దుస్తులు ధరించి బంజారా సాంస్కృతిని ప్రతిభింబించేలా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ సంబరాలు జరుపుకున్నారు. సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని బంజారాలు అనుసరించాలని సేవాలాల్ నాయకులు సూచించారు. బంజారా సాంప్రదాయాన్ని కాపాడేలా వేడుకలను జరుపుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో బంజారా నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రంగుల హోలీ సంబరాలు

కొత్తగూడ మార్చి 03 (ప్రభాతవార్త :



మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో హోలీ పండుగను చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కోలాహలంగా, కాలుష్య రహితంగా వివిధ రంగులతో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా హోళి సంబరాలు

గంగారం మార్చి 03,(ప్రబతవార్త



రంగులకేళి హోళీ ఉత్సవాలను గంగారం మండలంలోని చిన్న పెద్ద యువకులు,ఒక్కరికి ఒక్కరు రంగులు చల్లుకుంటూ రంగుల్లో మునిగితేలారు సరదాగా సంబరాలు జరుపుకున్నారు,విందు వినోదలతో అనందంగా గడిపారు మంగళవారం మండలం లో సందడి వాతావరణం కనిపించింది

## మిత్రమా.. నీవు లేకున్నా, నీ కుటుంబానికి అండగా మేమున్నాం

కొత్తగూడ మార్చి 03 (ప్రభాతవార్త :
మండలంలోని ఎంచగూడ గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ అకాల మరణం ఆ కుటుంబంలో తీరని చీకటిని నింపింది. తాడ్వాయి వద్ద ప్రధాన జాతీయ రహదారిపై జరిగిన ఆ రోడ్డు ప్రమాదం, ఒక నిండు ప్రాణాన్ని



బలితీసుకోవడమే కాకుండా, ఒక కుటుంబాన్ని దిక్కులేనిదిగా చేసింది.
కష్టకాలంలో ఉన్న కమలాకర్ కుటుంబాన్ని చూసి, ఆయన చిన్ననాటి మిత్రులు చలించిపోయారు.సాదిరెడ్డిపల్లి గ్రామంలో 19961997 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి మిత్రులు తమ స్నేహితుడి జ్ఞాపకార్థం, ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.
ప్రేమతో కూడిన ఆర్థిక సాయం అందరూ కలిసి తమ వంతుగా 55,500 రూపాయలను సేకరించి, కమలాకర్ కుటుంబ సభ్యులకు అందించి, మేమున్నాం.. అధైర్యపడకండి అంటూ మనోధైర్యాన్ని కల్పించారు. కేవలం మాటలతో కాకుండా, చేతలతో తమ స్నేహ ధర్మాన్ని చాటుకున్నారు.
ఈ మానవీయ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వేణుగోపాల్ రెడ్డి, రజిని, ప్రభాకర్, సత్యనారాయణ, రమేష్, మొయినుద్దీన్, వెంకన్న, భోజ్య, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులలో నిందితుడికి సంవత్సరం జైలుశిక్ష

ఖమ్మం లీగల్
పెనుబనకుల్లి మండలంనకుచెందిన బోయిన వెంకటరమణ కు గంజాయి కేసులలో సంవత్సరం జైలు శిక్ష తో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ది 1142025 న వి. ఎం. బంజర పోలీసులు వాహనాలు ను తనిఖీలు నిర్వహించగా, నిందితుడు బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుచుండగా అతనిని పట్టుకొని అతని చేతిలో ఉన్న బ్యాగును తనిఖీ చేయగా ఆ బ్యాగులో అక్రమంగా 1 కేజీ గంజాయి ఉంది.ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, కోర్టులో చార్జీషీట దాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై పైవిధంగా తీర్పు చెప్పారు.




## గూడూరు లో వన్యప్రాణి దినోత్సవ ర్యాలీ

గూడూరు, మార్చి 3, (ప్రభాతవార్త
ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని అటవీశాఖ వారి ఆధ్వర్యంలో గూడూరులో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.



అటవీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగించారు. వన్య ప్రాణులను కాపాడాలంటూ నినదించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అటవీ అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు వన్యప్రాణులను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీనివాసన్, మాధవి లతో పాటు పలువురు సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ వర్కర్లు, ఎనిమల్ ట్రాకర్లు, వాచర్లు పాల్గొన్నారు.

## కేరింతల హోలీ కేళి

గూడూరు, మార్చి 3, (ప్రభాతవార్త
మండలంలో మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఊరూరా వాడవాడనా చిన్నపిల్లలు మొదలు వృద్ధుల వరకు, బాలికల నుండి



గృహిణుల వరకు రంగులలో మునిగితేలారు. ఆటపాటలు కేరింతలతో హోలీ కేళి సందడి కొనసాగింది. మంగళవారం చంద్రగ్రహణం కారణంగా హోలీ వేడుక ఎన్నడు జరుపుకోవాలన్న సందిగ్ధత నెలకొన్నప్పటికీ మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారమే ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఎవరికి వారు గుంపులు గుంపులుగా వీధుల్లో తిరుగుతూ రంగులు పూసుకుంటూ పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ సంబరాల తర్వాత విందు వినోదాల్లో తెలియాడారు.

## డప్పులు అందజేసిన సర్పంచ్

గూడూరు, మార్చి 3, (ప్రభాతవార్త
మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన డప్పు కళాకారులకు ఆ గ్రామ సర్పంచ్ ధారావత్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం కొత్త డప్పులను అందజేశారు. గ్రామంలో అదే రోజు నూతనంగా మంజూరైన సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ, పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ నాగు, శోభ, రవి, రాములు, బాలరెడ్డి, మల్లయ్య, వెంకన్న, వాగ్య పాల్గొన్నారు.



# గృహ నిర్మాణం శాఖ 99 రోజుల కార్యాచరణ

### స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం

**భీమదేవరపల్లి /ఎల్కతుర్తి మార్చి 3 (ప్రభాతవార్త)**

ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ పథకం ద్వారా 50 వేల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉగాది వరకు గృహప్రవేశాలు చేయాలని 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 20 గ్రామ పంచాయితీలలో ఇల్లు లేని వారిని గుర్తించి స్వయం సహాయక సంఘాలలో రుణము మంజూరి చేయించి లబ్ధిదారులకు ఇల్లు నిర్మించాలని కోరారు. గతంలో మంజూరి అయిన ఇళ్ల నిర్మాణం పూర్తికాక స్లాబ్ వేయకుండా రేకులు వేసుకున్న ఇళ్లకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, ప్రజాప్రతినిధులను, డెమో ఇళ్లకు పంపించి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ కొరకు పాటుపడే విధంగా తక్కువ ధరలతో నిర్మించిన ఇళ్లను చూపించడానికి పంపించడం జరుగుతుందని అన్నారు. యూనిట్లను నాణ్యత పరిమాణం సరైన ధరల ప్రోత్సహించడం కోసం స్వయం సహాయక సభ్యులను గుర్తించి ఇటుక, సెంట్రింగ్, షిఆర్ వాల్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణ సామాగ్రి ఇసుక, ఇటుక, సలాక, సిమెంట్, మరియు మేస్త్రీల ధరల నియంత్రణ కొరకు ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## గిరిజన భవన్లో హోలీ సంబరాలు

**మార్చి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**





హనుమకొండ జిల్లా గిరిజన భవన్ లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ.ఎన్. నాయక్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా హోలీ సంబరాలు జరిగాయి. గిరిజన ముఖ్య నాయకులు హోలీ సంబరాలు కలర్ ఫుల్ గా విజయవంతంగా ఆటపాటలతో నిర్వహించడం జరిగింది. వసంతకాల ఆరంభాన్ని, చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచించే ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త రంగులు నింపాలని కోరుకుంటూ. హోలీ అనేది ఐక్యత, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని వి.ఎన్. నాయక్ అన్నారు. అందరూ కలిసికట్టుగా ఆనందంతో పండుగను జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ ప్రేమ, దయ, కరుణ విలువలను పెంపొందిస్తూ సమాజాన్ని మరింత సామరస్యపూర్వకంగా మార్చాలని అని అన్నారు. ఇతరులకు లేదా పర్యావరణానికి హాని కలిగించే చర్యలను పూర్తిగా నివారించాలని, సురక్షి తంగా మరియు బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకున్నామని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. ఎన్. నాయక్ అన్నారు. అందర్నీ దృష్టిలో పెట్టుకొని కలర్, కలర్ఫుల్ హోలీ పండుగ బంజారా సోదరీ సోదరులతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది . సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వి. ఎన్. నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.యన్. నాయక్ తో పాటు అక్షర సవాల్ సీఈవో బాలాజీ నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి వీరమ్మ, ఓ పి సింగ్, అర్పిత, లక్ష్మణ్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, మూడు రమేష్, సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రావణ్ కుమార్, రామచంద్రనాయక్, బద్రు నాయక్, యాకోబ్ నాయక్, వీరు నాయక్, అర్చన, సోని, అనసూయ, బాబాయి, విజయ, సారయ్య నాయక్, బాలు, హేమ నాయక్ మొదలైన ముఖ్య నాయకులు ఈ హోలీ సంబరాలలో పాల్గొన్నారు.

## జీ ఏ ఎస్ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ



**ధర్మసాగర్ 3( ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన జి ఏ ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారపు అజయ్ ఆదాం ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే గంగారపు ఆదామ్ శాంతమ్మ ఫౌండేషన్ ( జి ఎ ఎస్ ఎఫ్ )ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారపు అజయ్ తండ్రి గంగారపు ఆదాం మరణించిన ఆరు నెలలు అవుతున్న సందర్భంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన స్మారకార్థం మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పటల్లోని పేషెంట్లకు ఉచితంగా పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మసాగర్ గ్రామానికి చెందిన పోలమారి బాబు ఎంజీఎం లోని ఈ ఎన్ టి వార్డులో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న సందర్భంలో అతడికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ పొలుమారి గోపాల్ పోలుమారి ప్రవీణ్ పోలుమారి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో హోలీ సంబరాల

*కాజీపేట మార్చి 3 ప్రభాతవార్త*



హోలీ సందర్భంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో చిన్నారులు, పెద్దలు ఒకరికి ఒకరు రంగులు గుప్పుకుంటూ హోలీ సంబరాలను జరుపుకున్నారు. ప్రధాన కూడలి వద్ద యువకులు, చిన్నారులు, పెద్దలు సైతం పాల్గొని హోలీ నిర్వహించుకున్నారు.. హోలీ సందర్భంగా సోమవారం రాత్రి డప్పులతో కాముని ఊరేగిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలి వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా ఉంటూ పాటలు పాడుతూ కేకలు వేస్తూ ఆనవాయితీగా వస్తున్న ఆచారాన్ని మరవకుండా కాముని దిష్టి బొమ్మను దగ్ధం చేశారు .


# గృహ నిర్మాణం శాఖ 99 రోజుల కార్యాచరణ

### స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం

**భీమదేవరపల్లి /ఎల్కతుర్తి మార్చి 3 (ప్రభాతవార్త)**

ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ పథకం ద్వారా 50 వేల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉగాది వరకు గృహప్రవేశాలు చేయాలని 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 20 గ్రామ పంచాయితీలలో ఇల్లు లేని వారిని గుర్తించి స్వయం సహాయక సంఘాలలో రుణము మంజూరి చేయించి లబ్ధిదారులకు ఇల్లు నిర్మించాలని కోరారు. గతంలో మంజూరి అయిన ఇళ్ల నిర్మాణం పూర్తికాక స్లాబ్ వేయకుండా రేకులు వేసుకున్న ఇళ్లకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, ప్రజాప్రతినిధులను, డెమో ఇళ్లకు పంపించి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ కొరకు పాటుపడే విధంగా తక్కువ ధరలతో నిర్మించిన ఇళ్లను చూపించడానికి పంపించడం జరుగుతుందని అన్నారు. యూనిట్లను నాణ్యత పరిమాణం సరైన ధరల ప్రోత్సహించడం కోసం స్వయం సహాయక సభ్యులను గుర్తించి ఇటుక, సెంట్రింగ్, షిఆర్ వాల్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణ సామాగ్రి ఇసుక, ఇటుక, సలాక, సిమెంట్, మరియు మేస్త్రీల ధరల నియంత్రణ కొరకు ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.


# ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు

**మార్చి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పిల్లలు, పెద్దలు ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలను జరుపుకున్నారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతి యువకులు, విద్యార్థులు హోలీ వేడుకల్లో పాల్గొని ఆనంద ఉత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. గ్రామాలు, పట్టణాలలో వీధుల్లో రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ హోలీ వేడుకలను చేసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. హోలీని రంగుల పండుగ అని అంటారు.. హోలిక ఈ మంటలలో దహనం అవుతుంది. విష్ణువు కు పరమ భక్తుడైన ప్రహల్లాదుడు అతని అపార భక్తులతో ఎలాంటి గాయాలు కాకుండా తప్పించుకుంటాడు.ఎ. వసంత కాలంలో ఈ పండుగ వస్తుంది. హిరణ్య కశ్యపుడు తన కుమారుడైన ప్రహల్లాదుడుని చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ప్రహ్లోదుడు విష్ణువు భక్తుడు కావడంతో ఎలాంటి హాని జరగలేదు. హిరణ్య కశ్యపుడు సోదరి అయిన హోలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ప్రహ్లోదుడిని ఆజ్ఞాపించాడు. మంటల నుండి రక్షి ంచే శాలువాను ఆమె ధరించడంతో ఎలాంటి హాని జరగలేదు. ప్రహ్లోదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి తనను రక్షి ంచమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు ప్రారంభం కాగానే అందరూ చూస్తుండగానే హోలిక శాలువా ఎగిరిపోవడంతో ఆమె దహనం అవుతుంది. సదరు శాలువా ప్రహల్లాదుడికి కప్పడంతో ఎలాంటి హాని జరగలేదు. హోళిక మంటల్లో కాలిపోవడంతో హోలీ పండుగ జరుపుకుంటారు. హోలీ సందర్భంగా ప్రజలు పండుగ ప్రాధాన్యతను తెలుసుకున్నారు. . ఇది ఇలా ఉండగా సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకున్న పండుగ హోలీ. స్నేహం, ఆత్మీయతకు చిహ్నం హోలీ పండుగ. ఈ వేడుక బృందావనం, అయోధ్య, కాశి తదితర పుణ్యక్షేత్రాలు వైభవంగా చేసుకుంటారు. లక్ష్మీ ్మనారాయణ పూజకు, శివారాధనకు, దేవి అర్చనకు కూడా పాల్గొన్న పూర్ణిమ ముఖ్యమైందని శాస్త్రం చెప్తుంది. పుణ్య నది స్థానం, దానాలు చేయటం మంచిది అంటారు. ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించటంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచారు.

